18వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 18 అక్టోబర్ 2024 | పేజీలు 15

వాల్మీకి మహర్షి బోధనలు
## ఇప్పటి సమాజానికి చాలా అవసరం
జిల్లా ఎస్పీ పి.జగదీష్

జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి

ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వాల్మీకి మహర్షి చేసిన బోధనలు ఇప్పటి సమాజానికి చాలా అవసరమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. తండ్రీ కొడుకుల బంధం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల అనురాగాలను వాల్మీకి మహర్షి రామాయణంలో వర్ణించిన తీరు అద్వితీయమని పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. రామాయణం శ్రీరాముల వారి చరిత్రను తెలియజేయడంతో పాటు పరిపూర్ణమైన మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన ఆదర్శాలను

మిగతా 2లో






## వైద్యం చేయడంలో.. చోద్యం

లక్షల్లో జీతాలు తీసుకుంటూ మధ్యాహ్నమే మాయమవుతున్న వైద్యులు

ప్రభుత్వాసుపత్రిలో వైద్యులుగా పనిచేస్తూ ప్రైవేట్ ఆసుపత్రులు ఏర్పాటు

ఇక్కడికి వచ్చిన వారిని వారికి సంబంధించిన ప్రైవేట్ ఆసుపత్రులకు రెఫర్

ఇది ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రస్తుతం జరుగుతున్న తంతు

ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే లక్షల్లో దోచుకుంటారని అనేకమంది పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్తుంటారు. అలాంటి వారికి నాణ్యమైన వైద్యం అందివ్వాలని ప్రభుత్వం కోట్లల్లో ఖర్చుపెట్టి ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తూ వైద్యులకు లక్షల్లో జీతాలు ఇస్తూ కొనసాగిస్తోంది. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన కొందరు వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వారికి ప్రభుత్వం ఇచ్చే లక్షల్లో జీతాలు సరిపోక ప్రైవేట్ ఆస్పత్రుల వైపు మక్కువ చూపిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే..

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :**

మధ్యాహ్నం 12:30 అయిందంటే వైద్యులు కనిపించరు :

గుంతకల్లులోనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రి. ఈ ఆస్పత్రి కోసం ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి అభివృద్ధి చేస్తుంది. అంతేకాకుండా పేద ప్రజల వైద్యం కోసం అనేక సౌకర్యాలను కల్పిస్తుంది. ఈ ఆసుపత్రికి 23 మంది వైద్యాధికారులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 14 మంది మాత్రమే ఉన్నారు. వీరు



ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల వరకు వైద్యం అందించాలని ప్రభుత్వ నిబంధన ఉంది. అయితే ఆ నిబంధనను వైద్యాధికారులు ఎవరు పాటించడం లేదు. ఉదయం 10 గంటలకు ఆసుపత్రికి

మిగతా 3లో

తాగునీటి పైపులు
## లీకేజ్ జరగకుండా చూడాలి..
జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో ఎక్కడ కూ డా తాగునీటి పైపులు లీకేజ్ జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు.గురువారం క్యాంపు కార్యాలయం నుండి టెలిఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో జిల్లాలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టంల నివేదికలను సిద్ధం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించడం, శానిటేషన్, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రానున్న రోజుల్లో నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అతిసార బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు వైద్య సిబ్బందికి సూచించారు.డయేరియా వ్యాధి ప్రబలకుండా చర్యలు చేపట్టాలని,సమాచారం అందిన వెంటనే గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.

మిగతా 3లో



ఘనంగా వాల్మీకి
## రాష్ట్రస్థాయి జయంత్యోత్సవాలు

- ప్రతి ప్రధాన జిల్లా కేంద్రంలో బీసీ భవనాల నిర్మాణాలను చేపడతాం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

ప్రతి ప్రధాన జిల్లా కేంద్రంలో బీసీ భవనాల నిర్మాణాలను చేపడతామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు.

08

ప్రజా సమస్యలు
## పరిష్కరించేందుకు చర్యలు



అనంతపురం రేడియో స్టేషన్‌లో అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలో భారీ వర్షాల కారణంగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలతో సంభాషించారు. వారి సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనంతపురం పట్టణంలోని సాయినగర్ ప్రాంతానికి చెందిన సత్యనారాయణమ్మ మాట్లాడుతూ.. సాయినగర్‌లోని తమ స్థలాన్ని ఇతరులు ఆక్రమించుకున్నారని, తహశీల్దార్ సర్వే చేసి భూమి తనదని నిర్ధారించిన తరువాత కూడా దురాక్రమణ ఆగలేదని, తన భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకు కలెక్టర్ సమాధానమిస్తూ... రెవెన్యూ అధికారులు మిమ్మల్ని సంప్రదించి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.అనంతరం సింగనమల మండలం శివపురంకు చెందిన రైతు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా

మిగతా 2లో



ధర్మం, నైతికత ప్రతిబింబించిన
## వాల్మీకి రచనలు సమాజానికి మార్గదర్శకం
- ఎస్పీ వి రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామాయణం ద్వారా ధర్మాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న అభిప్రాయ పడ్డారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఈ వేడుకల్లో, ఎస్పీ వి.రత్న వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ వి రత్న మాట్లాడుతూ భారతదేశంలో ధర్మం, నైతికతను ప్రతిబింబించే వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా ఉండాలి.

మిగతా 3లో

## ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా హీరేహాళ్ మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి అట్టాసంగా ప్రారంభించిన తెదేపాజిల్లా ఉపాధ్యక్షుడు నాగలి రాజు. మండల కేంద్రంలోని సిసి రోడ్లు, డ్రైనేజీ పలు అభివృద్ధి పనులకు గురువారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం నాగలి రాజు మాట్లాడుతూ నిజమైన పండుగ అంటే గ్రామ అభివృద్ధి తోనే నిజమైన పండుగని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించడం మంచి సాంప్రదాయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీరుగుడా తిప్పేస్వామి, మోహన్, సచివాలయ ఇంజనీర్ చంద్రయాదవ్, గంటా వెంకటేశులు, మా కాశీ నల్లయ్య, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మురిడిలో వాల్మీకి జయంతి వేడుకలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోనే మురిడి పంచాయతీలో గురువారం వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున కలసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోనే మహర్షి వాల్మీకి విగ్రహానికి స్థానిక ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ ఆధ్వర్యంలో వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి డీలర్ చన్న వీర, తమ్మేపల్లి జయరాం, గోపాల్, పరమేశ్వర,పెద్దఎత్తున వాల్మీకిసోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా వాల్మీకి జయంతి వేడుకలను గురువారం కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక గంగమ్మ గుడి వద్ద వాల్మీకి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వాల్మీకి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వాల్మీకి సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది వాల్మీకులు పాల్గొన్నారు.

## పాత రేట్లతో మద్యం అమ్మడంతో మందుబాబులు లబోదిబో

**కూడేరులో ప్రైవేట్ మద్యం దుకాణం ప్రారంభించిన సర్పంచ్ లలితమ్మ, టిడిపి నాయకులు**




కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో గురువారం మద్యం దుకాణం కోడేరు సర్పంచ్ లలితమ్మ ప్రారంభించారు. కూడేరు మండల వ్యాప్తంగా మూడు ప్రైవేట్ మద్యం దుకాణాలు మంజూరు గాక ప్రస్తుతం కూడేరు నందు రెండు మద్యం దుకాణాలు, జల్లిపల్లి నందు ఒక దుకాణం ఏర్పాటు చేయాల్సి ఉంది, మద్యం కోసం మందుబాబులు ఎగబడ్డారు, కానీ మద్యం రేట్లను రాష్ట్ర ప్రభుత్వం పాత రేట్లకే మద్యం విక్రయించడంతో మందు ప్రియులు లబోదిబోమన్నారు.

## కుందుర్పి ఎస్ఐగా నగేష్



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి ఎస్సైగా నగేష్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వెంకటస్వామి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన విషయం తెలిసిందే. అతనికి కసాపురంలో పోస్టింగ్ ఇచ్చారు. బదిలీపై ఇక్కడికి వచ్చిన నగేష్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టి మండల ప్రజలకు ఇబ్బంది కలగకుండా మండలంలోని అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

## వాల్మీకి మహర్షికి ఘనంగా నివాళులు



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహిం చారు. జయంతిలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి బోయ కులస్తులు, గ్రామస్తులు పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ చరిత్ర ద్వారా నిరూపించిన మహానుభావులు వాల్మీకి మహర్షి అని కీర్తించుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో వాల్మీకి జయంతి వేడుకలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం శ్రీ వాల్మికి మహర్షి జయంతి వేడుకలను పరిపాలన భవనములో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీవాల్మికి మహర్షి చిత్ర పటానికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య ఉపకులపతి ఓఎస్డి ఆచార్య ఎన్.దేవన్నతో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ వాల్మికి మానవత విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను రామాయణం అడుగడుగునా మనకు భోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన మహోన్నోతమైన వ్యక్తి ఆదికవి వాల్మీకి మహర్షి అని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. మహా పురుషుడు శ్రీరాముని రామాయణం రాసినందుకు ప్రతి ఒక్కరు వాల్మికి



మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య పి. సుజాత, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య పద్మ సువర్ణ, ఎ.పి. శివ కుమార్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ శారద, పి ఆర్ ఓ ఓం ప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య చంద్ర మోహన్ రెడ్డి, డాక్టర్ కళ్యాణి రాధా, డాక్టర్ జే. శ్రీనివాసులు, అజిత, ఫైనాన్స్ ఆఫీసర్ శిరజుద్దీన్, డి ఆర్ లు, ఏ ఆర్ లు భోధన, భోధనేతర సిబ్బంది ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 21న ఎమ్మెస్సీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఓటిపిఆర్ఐ అనంతపురము కళాశాలలో ఎమ్మెస్సీ కోర్సుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన ఆదేశాల మేరకు డైరెక్టర్ అడ్మిషన్ ఆచార్య ఆర్. కిరణ్మయి తెలిపారు. మిగిలిన కన్వీనర్ సీట్లలో ఎమ్మెస్సీ కోర్సులకు ఈనెల 21న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. ఈ స్పాట్ అడ్మిషన్లకు ఏపీ పి జి ఈ టీ – 2024 లో అర్హత సాధించడంతో పాటు, డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు అర్హులు. ఇంతవ రకు ఎక్కడా అడ్మిషన్ తీసుకోకుండా ఉండే విద్యార్థులు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావాలన్నారు. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఫీజ్ రీఇయంబర్స్‌మెంట్‌కు అనర్హులన్నారు. అర్హత,ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు, జిరాక్స్ కాపీలను తీసుకొని ఉదయం 09 గంటలకు అడ్మిషన్స్ ఆఫీస్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, జేఎన్టీ యూఏ అనంతపురము కు రావాలన్నారు. ఇతర వివరాలు, ఫీజు వివరాలు, అప్లికేషన్ www.jntua.ac.in వెబ్ సైట్లో పొందుపరచ బడ్డాయని తెలిపారు.

## కూటమి ప్రభుత్వ హయంలోనే..పల్లెల ప్రగతికి బాటలు



తాడిపత్రి, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వ హయాంలోనే పల్లెల ప్రగతి సాధ్యం అని చుక్కలూరు గ్రామ టిడిపి నాయకులు నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చుక్కలూరు గ్రామంలో సర్పంచు లలిత కుమారి అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యం పల్లెలతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థలు నిర్వీర్యమై గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేక పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం గ్రామ కార్యదర్శి రవి కుమార్ రెడ్డి, జి.సి నూరు బాషా మాట్లాడు తూ చుక్కలూరు, వరదాయ పల్లి గ్రామాలకు ఉపాధి హామీ నిధులు రూ.40 లక్షలు మంజూరయ్యాయి అన్నారు. ఈ నిధులతో చుక్కలూరు గ్రామానికి 480 మీటర్లు, వరదాయపల్లి గ్రామానికి 160 మీటర్లు చొప్పున సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామస్తులతో కలసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వార్డు మెంబర్ శివ శంకర్, వరదయ్య పల్లి గ్రామ ఇన్చార్జ్ నాయుడు, టిడిపి కార్యకర్తలు ఆది, శంకర్,నాగార్జున ఆదినారాయణ, మరియు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

▸▸ మొదటి పేజీ తరువాయి

కురుస్తున్న వర్షాలకు దానిమ్మ, తాడిపత్రి మండలం వెంకట రెడ్డిపాలెంలో మునగ పంటలను రైతులు పూర్తిగా నష్టపోయారని ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సమాధానమిస్తూ పంట నష్ట వివరాలను ఉద్యాన శాఖ అధికారుల ద్వారా పరిశీలించి సహాయక చర్యలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు.ఆ తరువాత అనంతపురం పట్టణానికి చెందిన దేవానందం మాట్లాడుతూ.. గుత్తి రోడ్డులోని తడికిలేరు బ్రిడ్జిలో కొట్టాలపల్లి వద్ద వర్షాలకు రోడ్డు మరమ్మత్తుకు గురి కావడంతో ఆటోలు, వాహనాలు ఇరుక్కుపోయి వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నా రని, దీని కారణంగా స్కూల్ లకు, వ్యాపార, ఉద్యోగాలకు వెళ్ళడానికి ఇబ్బందికారంగా ఉంద ని సమస్య పరిష్కరించాలని కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సమాధానమిస్తూ ఆర్అండ్‌బి అధికారులు తనిఖీ చేసి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.. జిల్లాలో పలుచోట్ల అన్నదమ్ము లు, దాయాదుల సమస్యలను కుటుంబ సభ్యులు పరిష్కారం చేసుకోవాలన్నారు.సమస్య తహసీల్దార్, ఆర్డీవోల దృష్టికి వచ్చినప్పుడు చట్టం ప్రకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, హార్టికల్చర్ ఏడి ఫిరోజ్ ఖాన్, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి చేసిన బోధనలు ఇప్పటి సమాజానికి చాలా అవసరం

▸▸ మొదటి పేజీ తరువాయి

మార్గదర్శకాలుగా చేసుకుని జీవిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ జి.మునిరాజ, ఎస్బీ సి.ఐలు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, ఆర్ఐలు రెడ్డెప్పరెడ్డి, మధు, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ.శంకర్, సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రమ్మ, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీసభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, గాండ్లహరినాథ్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ముష్టూరులో రూ.9లక్షల నిధులతో అభివృద్ధి పనులు

**సర్పంచ్ నెట్టెం సరస్వతి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పెద్ద ముష్టూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ నెట్టెం సరస్వతి ఆధ్వర్యంలో గురువారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు సుభాష్ చంద్రబోస్, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు పెద్ద ముష్టూర్ రామకృష్ణ, పార్టీ శ్రేణులతో కలిసి గ్రామ సర్పంచ్ నెట్టెం సరస్వతి గ్రామంలో అభివృద్ధి పనులకు భూమి పూజలు నిర్వహించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన రూ.6లక్షల నిధులతో స్థానిక సత్యనారాయణ కట్ట నుంచి మారెమ్మ గుడి వరకు సిమెంటు రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన రూ.3లక్షలతో ఎస్సీ కాలనీలో మురుగు కాలువ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని పల్లెలను ప్రగతి బాట దిశగా పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో వైయస్ జగన్ అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. గ్రామాల్లో రోడ్లు గుంతల మయంగా మారాయని, గత పాలకులు వాటిలో తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావడమే తెదేపా కూటమి ప్రభుత్వం లక్షమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## నరసాపురం, రమనేపల్లి గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం, రమనేపల్లి, వైవి తాండ గ్రామాలలో గురువారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ. లక్ష్మీనారాయణ, ఏపీఓ సూర్యప్రకాష్, పంచాయతీ సెక్రెటరీలు, టిడిపి నాయకులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నరసాపురం గ్రామానికి మూడు సిసి రోడ్లకు రూ.19లక్షలతో, రమనేపల్లి గ్రామానికి నాలుగు సీసీ రోడ్లకు రూ.13లక్షలతో సీసీ రోడ్లులకు మరియు వైవి తాండ సిసి రోడుకు రూ.5లక్షలతో సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పల్లెపండగ వారోత్సవాలు 14వ తేదీ నుండి 20 తేది వరకు కార్యక్రమం నిర్వహిస్తుందని, పల్లెలను ప్రగతి బాటలో నడిపించేందుకు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని, సీసీ రోడ్ల పనులు త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం చేయడంలో.. చోద్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

వచ్చి మధ్యాహ్నం 12:30 గంటలకు మాయమవుతున్నారు. అయితే వీరిలో కొంతమంది ఇళ్లకు మరికొందరు వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రులను ఏర్పాటు చేసుకొని మధ్యాహ్నం అయితే చాలు అక్కడ దర్శనమిస్తున్నారు. ఇక్కడ లక్షల్లో జీతాలు తీసుకుంటూ అక్కడ పేద ప్రజల నుంచి లక్షల్లో వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు.

**ప్రైవేట్ ఆసుపత్రులకు రెఫర్ :**

ఈ ప్రభుత్వాసుపత్రిలో కొందరు వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రులను నడుపుతుండడం వల్ల వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేటువంటి కొంతమందికి ప్రైవేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తామని తక్కువ ధరకు వైద్యం చేస్తామని కొందరు వైద్యులు మాయమాటలు చెప్పి అక్కడకు రెఫర్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ ఆసుపత్రిలో పనిచేసే ఎంతమంది వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రులు నడుపుతున్నారు, వారి ప్రైవేటు ఆసుపత్రుల వివరాలు, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రైవేట్ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్న వివరాలు పూర్తి ఆధారాలతో రాబోయే కథనాలలో మీ ముందుకు..

## వైద్యులకు అనేకసార్లు చెప్పినా వినడం లేదు

**- అజేంద్రరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్**

ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో వైద్యుల కొరత చాలా ఉన్నది. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఇక్కడ పనిచేసే వైద్యులకు అనేకసార్లు చెప్పినా కొందరు వినడం లేదు. కొందరు రాత్రిపూట డ్యూటీ చేయడం వల్ల ఉదయం ఇళ్లకు వెళ్తున్నారు. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఉండాలని వైద్యులకు చెప్తాం.

## గొర్రెలు, మేకల్లో సామూహిక ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టిన గొర్రెలు, మేకలలో సామూహిక ఉచిత నట్టల నివారణ కార్యక్రమము గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రసాద్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని గొర్రెలు మరియు మేకలకు అనగా సుమారు 4896 జీవాలకు నట్టల నివారణ మందు ఉచితంగా త్రాగించడం జరిగింది. అనంతరం మండల పశువైద్యాధికారి డాక్టర్ ఏ రమేష్ మాట్లాడుతూ నట్టల నివారణ మందు తాపుకోవడం వల్ల జీవాలలో పెరుగుదల బాగుంటుందని, వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, పాల ఉత్పత్తి బాగా ఉండి పిల్లలు బరువు పెరుగుతాయని, కనుక ఈ అవకాశాన్ని ప్రతి గొర్రెలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గిరీష్, పశువైద్య సిబ్బంది మారుతి, ఎర్రిస్వామి, చంద్ర, రవికుమార్, విజయ్‌కుమార్, సుధాకర్‌నాయక్ పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు అన్నదానం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తమ తండ్రి దివంగత తొండ్లం రామ్మూర్తి జ్ఞాపకార్థం అనాథ వృద్ధులకు అన్నదాన సేవ నిర్వహించడం ఎంతో సంతృప్తి నిచ్చిందని ఆయన తనయులు తొండ్లం సుభాష్, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక విట్టల్ రుక్మిణి అనాధ వృద్ధాశ్రమంలో తన తండ్రి ఐదో వర్ధంతిని పురస్కరించుకొని ఆయన తనయుడు సుభాష్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న 15 మంది వృద్ధులకు ఆయన దగ్గరుండి అన్నదాన సేవ నిర్వహించారు. అదేవిధంగా తన వంతు సాయంగా నూతన తవాలు అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనాధ వృద్ధాశ్రమం నిర్వాహకులు రాంబాబు, అన్నదాతలు ఉష, మనవడు వంశీ, మనవరాలు సౌమ్య పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరచడమే పల్లె పండుగ ధ్యేయం : ఎంపీడీవో కుల్లాయి స్వామి



**కూడేరు, మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచడమే పల్లె పండుగ ధ్యేయమని ఎంపీడీవో కుల్లయ్య స్వామి పేర్కొన్నారు. కూడేరు మండలంలో గురువారం పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా జల్లిపల్లి గ్రామపంచాయతీ, కుర్ర కోడు గ్రామపంచాయతీలలో సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమం ఎంపీడీవో కుల్లాస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ రహదారులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులను మంజూరు చేసిందని, దీని ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం రోడ్లు ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. కుర్రకోడు గ్రామపంచాయతీకి, 20.66 లక్షలు జల్లిపల్లి పంచాయతీ నందు రెండు సీసీ రోడ్డు వర్కులకు ఏడు లక్షల 40 వేల రూపాయలు మరియు డ్రైనేజీకి సంబంధించి ఐదు వర్కులకు ఐదు లక్షల రూపాయలు, కేటాయించామని తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు మండల ఇంజనీరింగ్ అధికారి సి రమణయ్య, ఏ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ నాగ దివ్య, ఏపీ ఓ తులసి ప్రసాద్, గ్రామ సర్పంచులు, గ్రామం పెద్దలు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు వాల్మీకి గుమ్మనూరు నారాయణ



**గుత్తి, మేజర్ న్యూస్ :** జగదానంద కారకుడు, శారణాగత వత్సలుడు, సకల గుణాభిరాముడు మూర్తిబావించిన ధర్మతేజం శ్రీరాముని దివ్వ చరిత్రను శ్రీరామ నామ మాధుర్యాన్ని మనకందించిన కవికోకిల ఆది మహ కవి వాల్మీకి మహర్షి చిరస్మణీయుడని గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. మహకవి వాల్మీకి జయంతి వేడుకలను గుత్తి పట్టణంతో పాటు గ్రామీణా ప్రాంతాల్లో వాల్మీకులు వైభవంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ అద్వర్యంలో పట్టణంలోని వాల్మీకి విగ్రహనికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షిఅందించిన మానవ ధర్మాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యుక్షులు యంకే చౌదరి, టిడిపి నాయకులు చికెన్ శీనా, ప్రతాప్, రమేష్, రామాంజి, వాసుతో తదితరులు పాల్గొన్నారు.

## గంగవరంలో భారీ వర్షానికి కూలిన ఇల్లు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో రెండు రోజుల నుంచి తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురియడంతో గ్రామానికి చెందిన మఠం స్వామి ఇల్లు పడిపోవడం జరిగింది. కావున అధికారులు ఆర్థిక సహాయం అందించాలని లబ్ధిదారుడు అధికారులకు విన్నవించుకున్నాడు.

## కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి

**కూడేరు, మేజర్ న్యూస్ :** కోడేరు మండలం కమ్మూరు గ్రామంలో పెన్నప్ప గారి చిన్న ఓబులేసు(79) గురువారం కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా మిద్దె పైన నీళ్లు నిలబడడంతో వాటిని కాళ్లతో నీళ్లను తోసే క్రమంలో కాలుజారి పక్కన ఉన్న ఐరన్ రాడ్ కు తన ఎడమ చేయి తగలడంతో కరెంట్ షాక్ కు గురి అయి కిందకు పడ్డాడు. వెంటనే అతనిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యం పొందుతూ మృతి చెందాడని, కేసు రిజిస్టర్ చేశామని కూడేరు సిఐ శివరాముడు తెలిపారు.

## గంగవరం సమీపంలో చిరుత సంచారం అని ప్రజలు భయాందోళన



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామ సమీపన ఉన్న పంట పొలాలలో చిరుత సంచరిస్తుందని వాట్సాప్ గ్రూపులలో వార్త హల్ చల్ అవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పంట పొలాల్లో చిరుత సంచరించిన అడుగులు ఉన్న ఫోటోలు సైతం వాట్సాప్ లో పెట్టడంతో ప్రజలు పంట పొలాల్లోకి పోవాలంటే భయపడుతున్నారు. ఈ విషయాన్ని బీట్ ఆఫీసర్ పెద్దన్న ను వివరణ అడగగా వాట్సాప్ గ్రూపులోని చిరుత పాదముద్రలు పరిశీలించగా అవి చిరుత పాదముద్రలు కాదన్నారు. అటవీ సిబ్బంది పంట పొలాలలోనీ చిరుత పాద ముద్రలను పరిశీలించి నిర్ధారిస్తామని తెలిపారు.

## టపాసుల విక్రయ స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశం సర్వే నంబర్ 513ను తహసిల్దార్ ప్రతాపరెడ్డి, అగ్నిమాపక దళ అధికారి మోహన్ బాబు, సీఐ ఈరన్న తదితర అధికారులు పరిశీలించారు. ఈ నెల 30వ తేదీన దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని టపాసుల విక్రయం కొరకు విక్రయదారులు అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అందులో భాగంగా ఆ స్థలాన్ని పరిశీలించేందుకు అధికారులు తరలి వెళ్ళినట్లు అధికారులు తెలిపారు.

## తాగునీటి పైపులు లీకేజ్ జరగకుండా చూడాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

వైద్యాధికారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా విభాగాల అధికారులు గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ పనులపై, వైద్య సేవలపై ప్రతిరోజు నివేదిక అందజేయాల న్నారు. తాగునీటి పథకాల ద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యతపై నివేదిక అందజేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి పైపులు ఎక్కడ కూడా లీకేజ్ జరగకూడదని, లీకేజ్ జరిగే వాటిని ముందుగా గుర్తించి మరమ్మత్తు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమరాపురం, ధర్మవరం, ఆముదాలకుంట, పెనుగొండ చెరువులలో నీటి సామర్థ్యం గురించి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకున్నారు. రహదారి భవనాల శాఖ అధికారులు పుట్టపర్తి, ధర్మవరం, వెల్దుర్తి, మడకశిర, ఆగలి, మండలాల ప్రధాన కేంద్రాలలో కల్వర్టు పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు, హౌసింగ్, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు పర్యవేక్షణలో ఆస్తి నష్టం పై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలన్నారు, డిపిఓ ఆధ్వర్యంలో శానిటేషన్ పై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఆదేశించారు, 104, 102, 108, వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు, డిసిహెచ్ఓ ఆధ్వర్యంలో పది పడకలు ఉండే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఆర్డీవోలు, ఆర్అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, జిల్లా వైద్య శాఖ అధికారి, డిసిహెచ్ఓ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, డీఎస్ఓ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి : ఎంపీడీఓ తేజోత్స్న



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. పట్టణంలోని వంకలను, కాలువలను ఈఓ గోపాల్‌తో కలిసి గురువారం ఆమె పరిశీలించారు. కాలువల్లో, వంకల్లో నీరు నిల్వ ఉండకుండా తరలివె ళ్లేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఇంటితో పాటు పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సీజనల్ వ్యాధులను అదుపు చేయవచ్చు నన్నారు. అనారోగ్యాల భారిన పడకుండా తగిన సలహాలు, సూచలను తెలియజే శారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి రచనలు సమాజానికి మార్గదర్శకం

▸▸ మొదటి పేజీ తరువాయి

రామాయణం సమాజానికి ధర్మాన్ని, సన్మార్గాన్ని చూపిస్తూ, మంచి విలువలను నేర్పిన గొప్ప కావ్యం, అలాంటి మహనీయుడి జయంతి వేడుకల్లో పాల్గొనడం నాకు గర్వకారణం అన్నారు. ఈ వేడుకల్లో ఎస్పీ వి. రత్నతో పాటు ఎఆర్ డీఎస్పీ విజయ్ కుమార్, ఏవో సుజాత, ఎస్బీ సీఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సీఐ ఇందిర, సీసీ రాఘవేంద్ర, ఆర్ఐ లు వలి, చంద్రశేఖర్, డిపిఓ ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటిక పరిశీలన



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పెన్నానది ఒడ్డున జాతీయ రహ దారి పక్కన, బీసీసీ రోడ్డు పక్కన గల స్మశాన వాటికలను గురువారం రెవెన్యూ అధికా రులు, స్థానికులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్మశాన వాటిక అన్యాక్రాంతమైనట్లు గుర్తించారు. ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే హద్దులు ఏర్పరచనున్నట్లు వారు తెలిపారు. హద్దులు ఏర్పరచి ప్రహరీ నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరా రు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహనకృష్ణ, మాజీ వార్డు సభ్యులు హమాలీగోపాల్, స్థానికులు పాటిల్ శ్రీనాథ్రెడ్డి, బొల్లు వెంకట్రామిరెడ్డి, చాకలి సుంకన్న, పత్రా శ్రీనివాసులు, ప్రసాద్, మంజు, శేఖర్, చితంబరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి డాక్యుమెంట్లు పోయినవి

**అనంతపురం జిల్లా,తాడిపత్రి పట్టణంలో డోర్ నం: 13/767 ఇంటిలో నివసించు సయ్యద్ మహాబున్ని w/o ఎస్. అహమ్మద్ రసూల్, అను నేను 2024 సంవత్సరం సెప్టెంబర్ 2వ తారీకు రోజున ఆటోనగర్ నుండి ఇంటికి వెల్లు దారిలో నా ఇంటి ఒరిజినల్ రిజిస్టర్డ్ లింక్ డాక్యుమెంట్ పోగొట్టుకు పోయినాయి, అనంతపురం జిల్లా, తాడిపత్రి ఎస్.ఆర్.ఓ రిజిస్టర్డ్ కబాడినా డాక్యుమెంట్ నంబర్ 3650/2002, మరియు డాక్యుమెంట్ నంబర్ 3651/2002 ఎవరికి అయిన దొరికినచో ఈ క్రింది నంబర్ కి తెలుప వలసినదిగా మనవి. ఫోన్ నంబర్ :9992225868**

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీపురం (కొజ్జేపల్లి) గ్రామంలో రూ.21లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణానికి గురువారం యంపిడిఓ ప్రభాకర్ నాయక్, ఏపిఓ మద్దిలేటి టెంకాయిలు కొట్టి భూమి పూజ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లేపండుగలో భాగంగా టి కొత్తపల్లి, శ్రీపురం గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామి పథకం క్రింద రూ.21లక్షల నిదులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణానికి భూమి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమలత, పీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ రావు, కంట్రాక్టర్ తిరుపాల్, విద్యాకమిటి చైర్మన్ రమేష్, ఉప సర్పంచ్ జగధీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటిన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నక్యాం టిను గురువారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా అద్యక్షతన చేపట్టిన అన్నక్యాంటిన్ ప్రారంభానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ హజరైయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారబించారం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014-2019మద్య అప్పటి టిడిపి ప్రభుత్వ హయంలో నిర్వహించిన అన్నక్యాంటిన్లు ను గత వైసిపి ప్రభుత్వం మూసివేసి పేదల కడుపు కొట్టిన దుర్మార్గుడు జగన్ మెహన్ రెడ్డి అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మేరకు ఆధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటిన్లు పునఃప్రారంభించి పెదల కడుపు నిప్పుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యుక్షులు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి, టిడిపి నాయకులు చికెన్ శీనా, ప్రతాప్, యర్రగుడి రమేష్‌తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్శి జయంతి వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు జరుపుకోవ డమైనది. ఈ సందర్భంగా అధికారులు వాల్మీకి మహర్శి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి ఆఫీసు సిబ్బంది మరియు విఆర్వోలు, విఆర్ఎలు పాల్గొన్నారు. **అంగన్వాడి సెంటర్‌లో :** పట్టణంలోని రాజేంద్ర నగర్ అంగన్వాడి సెంటర్ నందు వాల్మీకి జయంతి వేడుకలను శ్రీదేవి సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలహారాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు మున్సిపాలిటీ వన్ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## వాల్మికి చిత్రపటానికి ఘన నివాళులు



**యాడికి, మేజర్ న్యూస్ :** గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా యాడికి తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దార్, ఆఫీసు సిబ్బంది మరియు విఆర్వో, విలేజ్ సర్వేయర్‌లు, విఆర్ఎలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## అడవి గొల్లపల్లి, యాటకల్లులో వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసిన ఎమ్మెల్యే అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** వాల్మీకి జయంతి సందర్భంగా బ్రహ్మాస ముద్రం మండలం పాలవేంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వాల్మీకి విగ్రహావిష్కరణలో పాల్గొని తిరిగి వచ్చే సమయంలో శెట్టూరు మండలం అడవి గొల్లపల్లి, యాటకల్లు గ్రామాల్లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

# మధ్యాహ్న భోజనం మిథ్యేనా?

**నారా లోకేష్ యువ గళం హామీ నెరవేరేనా...**

**అనంతలో 23 ప్రభుత్వ, 2 ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో మిడ్ డే మిల్స్ కోసం పదివేల మందికి పైగా విద్యార్థుల ఎదురుచూపు..**

**అన్న క్యాంటీన్లను ఆశ్రయిస్తున్న విద్యార్థులు...**

**ప్రభుత్వ జాప్యాన్ని తప్పు పడుతున్న విద్యార్థి సంఘాల నేతలు..**

**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలైతేనే ఉపయోగం..**



యువ గళం హామీ మేరకు జూనియర్ కళాశాలలో మిడ్ డే మిల్స్ అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వేలాదిమంది విద్యార్థులతో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసిన పాత చిత్రం

> అనంతపురం వంటి కరవు జిల్లాలో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు ఓ వరం. అత్యధిక శాతం విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుండి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి విద్యను అభ్యసించేందుకు జూనియర్ కళాశాలలకు వస్తున్నారు. అనేకమంది విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామీణ ప్రాంతాల్లోని కూలీ నాలి చేసుకునే పేద కుటుంబానికి చెందినవారే. కడు పేదరికం ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణాలకు వలసలు వెళ్లడంతో ముసలి ముతకను చూసుకుంటూ.. పట్టణాలకు వెళ్లి ఇంటర్ విద్యను చదువుతున్న విద్యార్థుల వెతలు అనేకం. అలాంటి విద్యార్థులకు పట్టెడు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వం బాధ్యత కాదా..? నారా లోకేష్ హామీ మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో డొక్క సీతమ్మ పేరిట జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం కూటమి ప్రభుత్వానికి మకుటమే అవుతుంది. మరి ఎందుకింత జాప్యం..? ప్రభుత్వ పెద్దలూ స్పందించండి.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మిథ్యగా మారుతోంది. ఫలితంగా అనంతపురం జిల్లాలోని 23 ప్రభుత్వ, 2 ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న దాదాపు పదివేలకు పైగా మంది విద్యార్థులు పట్టెడు పౌష్టిక భోజనం కోసం ఎదురుచూస్తున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని ఎత్తివేయడంతో విద్యార్థి లోకంలో తీవ్ర ఆగ్రహ జ్వాలలు వ్యక్తమయ్యాయి. అనేక ఆందోళనలు ఉద్యమాలు చేసిన ఫలితం లేకుండా పోవడంతో పలువురు గ్రామీణ ప్రాంత విద్యార్థులు పదవ తరగతి పూర్తయిన తర్వాత విద్యను మధ్యలోనే ఆపేసిన దాఖలాలూ లేకపోలేదు. దీంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థి లోకంలో టీడీపీ పట్ల సానుకూల భావన వ్యక్తం అయింది. అనంతరం నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడంతో జూనియర్ కళాశాలలో మిడ్ డే మిల్స్ గ్యారెంటీ అన్న ఆశ చిగుర్లు తొడిగింది. ఇందుకు తోడుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాసంస్థల్లో అమలు చేసే మిడ్ డే మిల్స్ పథకానికి డొక సీతమ్మ పేరు పెట్టాలని ప్రతిపాదన చేయడం విద్యార్థుల ఆకలి కేకలకు స్వస్తి పలికినట్టు అయిందని విద్యావేత్తలు సైతం భావించారు. అయితే ఏముంది గర్వ కారణం సమస్తం జాప్య పీడనంగా మారింది వ్యవహారం. ఫలితంగా విద్యార్థి నాయకులు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా తర్వాత ఆందోళన బాట పట్టాల్సి వస్తోంది. ఇప్పటికే ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మిడ్ డే మిల్స్ అమలులో ఆలస్యాన్ని ఆక్షేపిస్తూ ఆగ్రహ జ్వాలలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా.. కూటమి ప్రభుత్వం ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు డొక్క సీతమ్మ పేరిట.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం హామీ ని అమలు చేస్తుందా..???



### 80 శాతం విద్యార్థులు గ్రామీణ ప్రాంత వారే..



పట్టణాలు, నియోజకవర్గ కేంద్రాల్లోని జూని యర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యా ర్థుల్లో 80 శాతం విద్యార్థులు గ్రామీణ ప్రాం తాల వారే. వారికి మధ్యాహ్న భోజనం అంది ంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఎన్నో దుబార ఖర్చులు చేసే ప్రభుత్వాలు విద్యార్థుల కు పౌష్టికాహారాన్ని అందించడాన్ని భారంగా భావించకుండా.. ఇప్పటికైనా జాప్యం చేయ కుండా.. తక్షణమే జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు వెనకాడబోమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ హెచ్చరించారు.

**• పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

### డొక్క సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి..

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని డొక్కా సీతమ్మ పేరిట అమలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థుల డ్రాప్ అవుట్ లు జరక్కుండా ఉండాలంటే మధ్యాహ్న భోజన పథకం చక్కటి మార్గమని ప్రభుత్వం గుర్తించి డొక్కా సీతమ్మ పేరిట ఈ పథకాన్ని అమలు చేయడంతో పాటు ఆ మహాతల్లి గొప్పతనాన్ని విద్యార్థి దశలోనే వివరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని జనసేన విద్యార్థి విభాగం సిద్దు పేర్కొన్నారు.

**• సిద్దు, జనసేన విద్యార్థి విభాగం**

### యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి..



నూతనంగా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన హామీని నిలుపుకోవాలి. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఐదు నెలలు పూర్తయిందని, ఇంకా ఆలస్యం చేస్తే డ్రాప్ అవుట్స్ పెరిగే ప్రమాదం లేకపోలేదు అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరగా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కుల్లాయి స్వామి హెచ్చరించారు.

**• కుల్లాయి స్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

## అంగరంగ వైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

**వాల్మీకి జయంతిని పురస్కరించుకొని విగ్రహ ప్రతిష్ట**

**ప్రత్యేక హెూమం, పూజలు నిర్వహించిన అర్చకులు**

**శ్రీ వాల్మీకి విగ్రహాన్ని పురవీధుల గుండా ఊరేగింపు**

**అన్నదానంలో పాల్గొన్న వందలాది భక్తులు**



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయలచెరువు గ్రామం జాతీయ రహదారి పోతులయ్యకట్ట ప్రాంగణం నందు అర్చకులు, వాల్మీకి సంఘం, భక్తుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. వాల్మీకి విగ్రహమును ప్రత్యేక వాహనంలో ఉంచి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నుండి భాజా భజంత్రీలతో మేళ తాళాలతో బస్టాండు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, స్టేట్ బ్యాంకు మీదుగా ఆంజనేయ స్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. తిరిగి అక్కడినుండి పోతులయకట్ట ప్రాంగణమునకు ఈ ఊరేగింపు కొనసాగింది. వాల్మీకి సంఘం సభ్యులు, యువకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జెండాలు చేతబూని, వాల్మీకి మహర్షిని స్తుతిస్తూ, జయ జయ నినాదాలు చేశారు. అనంతరం అర్చకులు కిట్టు స్వామి హెూమం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహమును ప్రతిష్ఠించారు. మహిళా భక్తుల పెద్ద ఎత్తున తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడం విశేషం. ఈ కార్యక్రమం అధ్యంతం వాల్మీకి సంఘం యువకులు చేసిన కృషి అభినందనీయమని సంఘం సభ్యులు తలారి శివయ్య, బాలరాజు, నరసింహులు, విశ్వనాథ్ , కృష్ణయ్య, వెంకటనారాయణ లు తెలిపారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వాల్మీకి జయంతి జరుపుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆదర్శ జీవితాన్ని గడపడానికి మానవులు ఆచరించాల్సిన ధర్మలన్నిటినీ శ్రీ రామాయణ మహాకావ్యంలో పొందుపరచిన ఆదికవి వాల్మీకి అని కొనియాడారు. తహసిల్దార్ రంగనాయకులు, నల్లమాడ సర్పంచ్ భారతి,తెదేపా నాయకులు మండల కన్వీనర్ శంకర్, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి , పుట్ల రవీంద్ర, బుట్టి నాగభూషణం నాయుడు, మహిళా నాయకురాలు మణికుమారి, మాజీ డైరెక్టర్ రమణ, గన్ రెడ్డి, క్షేత్ర సహాయకుడు మంజునాథ రెడ్డి, హనుమంత్ రెడ్డి ,సోను, నితీష్ కుమార్ నాయక్.,డీలర్ శంకర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె పండుగ.. పంచాయతీ వారోత్సవాలు



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండలంలోని కటారుపల్లి పంచాయతీ కటారుపల్లి క్రాస్ లో గురువారం పల్లె పండుగ ...పంచాయతీ వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తేదేపా కన్వీనర్ సీఎం కొండయ్య, ఏపీఓ మంజునాథ్, ఈసీ సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవానిలు పాల్గొన్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం పంచాయితీలకు పెద్ద పీట వేయడం వేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం పంచాయతీలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తుందని, పంచాయతీలకు తగినన్ని నిధులను అందించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు తెలిపారు. అనంతరం సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగరాజు, చామాలగొంది సర్పంచ్ శివప్ప నాయుడు, బూత్ కన్వీనర్ చిన్నోడు (నరసింహులు), డీలర్ కేశవరెడ్డి, దాసిరెడ్డి, రామాంజనేయులు రెడ్డి, జీనులకుంట బూత్ కన్వీనర్ ఆంజనేయులు, అక్రమ్ భాష,ఆదిరెడ్డి, ఐ.టిడిపి పవన్, జెసిబి రాము ఆంజ నేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, శంకర,నరసింహులు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.వి ప్రసాద్ అవార్డు అందుకున్న విజయసాయి కుమార్

### నేత్రదానంలో సాయి ట్రస్ట్ సేవలు అమోఘం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : 2015 నుండి సాయి ట్రస్ట్ ద్వార ఎల్.వి ప్రసాద్ ఆసుపత్రికి వందలాది మంది మృతుల కుటుంబాలతో నేత్రదానం చేపించి తద్వారా ఎంతో మంది అంధుల జీవితాలలో వెలుగును నింపి నటువంటి సాయి ట్రస్ట్ సేవలు అమోఘం అని ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఫౌండర్ మరియు చైర్మన్ డా.జి.ఎన్.రావు అన్నారు. హైదరాబాద్ లో బంజరహిల్స్ లోని ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి లో ఇప్పటి వరకు ప్రపంచ చరిత్ర లో లేని విధంగా దాదాపు 50 వేల మందికి కార్నియాను అమర్చి వారి జీవితాలలో వెలుగును నింపిన శుభసందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులూ కే.వి.పి రామచంద్ర రావు, లోక్ సత్తా పార్టీ అద్యక్షులు జయప్రకాశ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం లో సాయి ట్రస్ట్ సేవలు అభినందిస్తూ అవార్డు ను ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఫౌండర్ మరియు చైర్మన్ డా.జి.ఎన్.రావు చేతుల మీదుగా సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ అవార్డు ను అందుకున్నారు.

## వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న జేసీ

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలో వాల్మీకి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు సర్కిల్ లో ఉన్న వాల్మీకి విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పూలమాల సమర్పించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి నైతిక విలువలు ఎలా ఉండాలో చెప్పిన మహనీయులు వాల్మీకి అని, ఒకే భార్య, ఒకే మాట, ఒకే బాణం అని శ్రీరాముడు చెప్పిన మాటను ప్రపంచానికి అందించిన మహోన్నత వ్యక్తి అని కీర్తించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన ఆయన కార్యక్రమంలో పల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు సూర్యముని, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వాల్మీకిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్రీరంగరాజుపల్లిలో తీవ్ర తాగునీటి సమస్య

### – తాగునీటి కోసం నిత్య పోరాటాలు

పరిగి మేజర్ న్యూస్ : చెరువులు నిండిన నదులు ఊరి పక్కనే ప్రవహిస్తూన్న, భూగర్భ జలాలు పుష్కలంగా లభిస్తున్న అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ప్రతిరోజు తాగునీటి కోసం కొళాయిల వద్ద గంటల తరబడి వేచి ఉండడం, నీరు దొరకకపోతే ఉసురున ఇంటికి చేరడం రోజువారి తంతుగా గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్లు నీటి సమస్యతో సతమతమవుతున్న విద్యుత్ కోత మరింత సమస్యగా తయారైంది ఇన్ని సమస్యల మధ్య శ్రీరంగరాజు పల్లి ఎస్సీ కాలనీ వాసులకు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీటి సమస్య తీర్చేందుకు స్థానిక అధికారులను రోజూ కలవడం ఆ కాలనీ వాసుల ఆనవాయితీగా మారింది. ప్రతిరోజు విద్యుత్ సప్లై ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి పది నిమిషాలు విద్యుత్ సరఫరా ఉంటే పది గంటల పాటు విద్యుత్ సప్లై పోతుంది దీంతో గ్రామంలో ఉన్న తాగునీటి బోర్లు పనిచేయకపోవడంతో నీటి సరఫరా ఇబ్బందికరంగా మారింది. తీవ్రంగా ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో అధికారులు ట్యాంకర్ల ద్వారా అడపాదడపా తాగునీటి సరఫరా చేస్తున్నారు. అయితే అవసరానికి నీరు దొరక్క కాలనీవాసులు చాలా కాలం నుండి ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్రీరంగరాజు పల్లి ఎస్సీ కాలనీవాసుల తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసిన జనసేన నాయకుడు శ్రీరంగరాజు పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మండల జనసేన నాయకుడు మోదశివ స్పందించి వెంటనే కాలనీ వాసులకు తన సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను అందించారు. అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని జనసేన పార్టీ తరపున ఆయన అధికారులకు డిమాండ్ చేశారు.



# డిఎల్‌డివోగా బాధ్యతలు చేపట్టిన పోలప్ప

### – సన్మానించిన సత్యసాయి జిల్లా అసోసియేషన్ సెక్రటరి, ఇంజనీర్ల సంఘం

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి డివిజనల్ అభివృద్ధి అధికారిగా పోలప్ప గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన డిఎల్డిఓ పోలప్పను శ్రీ సత్యసాయి జిల్లా కార్య దర్శులు, ఇంజనీర్ల సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలియజేయడంతో పాటు దుశ్యాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగానే వారు ఎదుర్కొంటున్న సమస్యలను డిఎల్డిఓ పోలప్ప దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి డి ఎల్ డి ఓ హామీ ఇచ్చారు. పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే సిమెంట్ రోడ్లు కల్వర్టుల నిర్మాణం పనులు ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గ కుండా పనిచేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. కదిరి నియోజకవర్గం పై పూర్తి అవగాహన కలిగి ఉండడం, డి ఎల్‌డిఓ గా పోలప్ప బాధ్యతలు చేపట్టడంతో గ్రామాల అభివృద్ధి జరుగుతాయని నియోజకవర్గంలోని పలువురు నాయకులతో పాటు ప్రజల సైతం హర్ష వ్యక్తం చేస్తున్నారు.



## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌ను కలిసిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : దేశ రాజధాని న్యూఢిల్లీలో కేంద్ర సంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వారి కార్యాలయంలో కలిశారు. కేంద్రమంత్రి కి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శేషవస్త్రం కప్పి సన్మానించారు. ఆపై కదిరి లక్ష్మీ నరసింహస్వామి ప్రసాదాన్ని కేంద్ర మంత్రికి అందించారు. కేంద్రమంత్రి కి కదిరి పుణ్యక్షేత్రం శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందేలా.. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కోరారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విన్నపాన్ని కేంద్ర మంత్రి సానుకూలం గా స్పందించి కదిరి పుణ్యక్షేత్రమైన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చి పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు



అగళి మండలం న్యూస్‌బీ మండలంలో,వాల్మీకి జయంతి ఉత్సవాల సందర్భంగా వాల్మీకి కులస్తులు వాల్మీకి విగ్రహానికి పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజ అభిషేక,కార్యక్రమం. నిర్వహించి అనంతరం.ఈ కార్యక్రమానికి విచ్చేసిన వాల్మీకి కులస్తులకు మరియు భక్తులకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అగళి గ్రామ ప్రజలు.మరియు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని వాల్మీకి జయంతి పండుగను,ఘనంగా నిర్వహించారు.

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పల్లె పండుగ

### ఎంపీడీఓ తేజోత్స్న

పామిడి, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా ఎన్డీయే ప్రభుత్వం పల్లె పండుగ చేపడు తోందని ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. మండలంలోని ఖాదర్పేట గ్రామంలో గురువారం పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రూ.10లక్షల అంచనా మొత్తం గల వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు. ఈ కార్యక్రమ ంలో వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఈఓఆర్డీ రాజేంద్ర కృష్ణకుమార్, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, నాయకులు ఆర్ఆర్ రమేష్, హరి, సోమనాథెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి జయంతి ఉత్సవాలు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వాల్మీకి జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దొనికొండ ఆనంద్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వాల్మీకి మహర్షి యొక్క జీవితం అం దరికీ ఆదర్శప్రాయమని, ఆయన రచించిన టువంటి గ్రంథం రామాయణం అందరూ చదువుకొని ఆచరణలో పెట్టు కుంటే కుటుంబ వ్యవస్థఎంతో బలపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం వాల్మీకి బోయలకు అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే వాల్మీకి బోయలకు ఇచ్చిన మాట ప్రకారం వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే విధంగా జీవోను తీసుకురావడం హర్షించదగ్గ విషయమని, కూటమి ప్రభుత్వానికి వాల్మీకులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి శివ, నరసింహులు, అంజి, ఉత్తప్ప , అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 20వ తేదీ వరకు గ్రామ సభలు ..

గార్లదిన్నె మేజర్ న్యూస్ : నేటి నుండి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ ఈరమ్మ తెలిపారు . గ్రామసభలు జరుగు తేదీలు..అంకంపేట 18, కృష్ణాపురం 18, కల్లూరు అగ్రహారం 19 కొప్పలకొండ 19 , ఓబులాపురం 21 జమ్మలదిన్నె 21 మర్తాడు 22 బూదేడు 22 కణంపల్లి 23 సిరివరం 23 కోటంక 24 ప్రజలు గ్రామ సభల్లో తమ సమస్యలను తెలియజేయాలన్నారు.

## భావితరాలకు మార్గదర్శకుడు మహర్షి వాల్మీకి

### – బుక్కపట్నంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో గురువారం వాల్మీకి దేవాలయంలో ఘనంగా వాల్మీకి పెద్దల సమక్షంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు అనంతరం ప్రత్యేక అలంకరణలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని రంగురంగుల పూలతో ఆకర్షణీయంగా అలంకరించి పండుగల కార్యక్రమాన్ని జరుపుకున్నారు అనంతరం పెద్దలు మాట్లాడుతూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని తెలిపారు. నేటి తరం తో పాటు భావితరాలు కూడా అలాంటి మహనీయుని జీవిత చరిత్రను తెలుసుకోవడం ద్వారా సన్మార్గంలో తమ జీవితాల్లో వెలుగు దీపాలను నింపుకోవచ్చునని. ఆదికవి వాల్మీకి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని రామాణం కావ్యంఎంతోఆదర్శనీయ మైనదనిఆయన చూపిన మార్గంలో పయనించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అన్నప్రసాదాలను అందజేశారు సాయంత్రం బుక్కపట్నం పురవీధుల వెంట ఊరేగింపు ద్వారా వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించి కోలాహలంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం వాల్మీకిలు తదితరులు పాల్గొన్నారు

## రెడ్డిపల్లిలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



నల్లమాడ, మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో గురువారం వాల్మీకి సంఘం నాయ కుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పాలాభిషేకం , పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మానవాళికి ఎంతో పవిత్రమైన ఆశయాలను స్ఫూర్తిని నింపిన మహోన్నత విశ్వకవిగా మహర్షి వాల్మీకి ఉన్నారన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం నేటికీ ప్రజలందరూ స్మరించు కుంటు న్నరని తెలిపారు. ఈ కార్యక్రమం లో వాల్మీకి సంఘ నాయకులు నాగరాజు ,యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టిడిపిలో చేరిన పలువురు నాయకులు

### – పసుపు కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీకి గట్టి షాక్ తగిలింది. 60 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వైసిపి పార్టీని వీడి పలువురు నాయకులు టిడిపిలో చేరారు. అనంతరం పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న వారి పాలనమెచ్చి టిడిపి పార్టీలోకి చేరామని వారు తెలిపారు. అదేవిధంగా గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పట్టణంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని వారు గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమా శంకర్, తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్



చైర్మన్ రఘురాం మరియు టిడిపి పార్టీలో చేరిన నాయకులు రాజేష్ మేస్త్రి, తలారి ఈశ్వరప్ప, టిపి నాగేంద్ర, రాము, జగన్, కార్తిక్, జగన్, నరేంద్ర కుమార్, సాయి కిషోర్, హేమంత్ కుమార్, మారుతి, మెట్ట బండప్ప, జయరామప్ప, అభి, నాగరాజు, అశోక్,అరుణ, లావణ్య, గిరిజ, వనజ, లక్ష్మీదేవమ్మ, అశ్వత్తమ్మ, గంగమ్మ, బ్రహ్మాచారి,రాము, నాగరాజు, నంజుండప్ప,భాగ్యమ్మ, హరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**ముదిగుబ్బ,మేజర్ న్యూస్ :** ఆటవిక సమాజంలో అనాగరికంగా జీవించిన రత్నాకరుడు భగవత్ కృపా, ధర్మ అధర్మ విచక్షణ, పాప పరిహారం కోసం భగవత్ నామ సంకీర్తనతో పుట్టలో జ్ఞానోదయం పొంది వాల్మీకి మహర్షిగా రూపాం తరం చెందిన మహోన్నతుడు వాల్మీకి గా పూజలు పూజలందుకున్న మహోన్నతుడు అని ఆయన జీవితము మానవాళికి ఆదర్శమని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ లు పేర్కొన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం స్థానిక హై స్కూల్ ఆవరణలోని వాల్మీకి విగ్రహానికి ఎంపీపీఆదినారాయణ యాదవ్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, బోయ వాల్మీకి సంఘం నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి ఆయన ఘనతను కీర్తించారు. కిరాతకుడు నుండి మహర్షిగా మారిన వాల్మీకి తన తపోశక్తితోరామాయణ మహాకావ్యాన్ని రూపొందించి మానవాళికి అంద జేశారన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న వారి న్యాయమైన హక్కు సాధనకు కూటమి



ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అందులో భాగంగానే వాల్మీకి బోయల కుల దేవత అయిన వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండలంలోని వాల్మీకి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని సజ్జల దీన్నే గ్రామ సమీపంలో ఆలూరు క్రాస్ వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు బుధవారం రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాలు మేరకు ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా హజరత్ పీర్ భక్తర్ వలి ఉరుసు ఉత్సవాలు



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోడిపల్లి పంచాయతీ నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ పీర్ భక్తర్ వలి ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి దర్గా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముక్తియర్, శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో స్వామి గందోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఈ సందర్భంగా పెనుగొండ బాబయ్య స్వామి వంశస్థులు అబ్దుల్ రెహమాన్ సమక్షంలో భక్తిశ్రద్ధలతో గంధాన్ని కలుపుకుని స్వామికి సమర్పించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు ముక్తియార్ మాట్లాడుతూ, ఇస్లామిక్ క్యాలెండర్ మేరకు ప్రతి సంవత్సరం గ్యార్మి నెలలో 11వ రోజున గందోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు షరీఫ్, వెంకటరమణప్ప, సమీవుల్లా, నరసింహా, సందీప్, ఆదిరామారెడ్డి, కిష్టప్ప, బాబా జాన్, ఆహలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహబూబ్ దౌలతో పాటు పట్టణ ప్రముఖులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహప్రతిష్ట మహోత్సవం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించారు. గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం ప్రతినిధులు ఈ విగ్రహ ఏర్పాటుకు కృషి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వాల్మీకి మహర్షి ప్రత్యేక పూజలు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఎర్ర భాస్కర్, ప్రస్తుతం పుట్టపర్తి ఎంపీపీ ఏ.వి రమణ రెడ్డి దుద్దుకుంట వెంకటరమణ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి లక్ష్మీనారాయణ పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న చైర్మన్ వాల్మీకి గంగాద్రి జడ్పిటిసి లక్ష్మి నరసమ్మ మాజీ సర్పంచ్ శ్రీరామ్ నాయక్ డాక్టర్ రాఘవేంద్ర వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు కదిరి బంగారు కృష్ణమూర్తి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో బంగారు కృష్ణమూర్తి మాట్లాడుతూ వాల్మీకి సంఘాలను ఏర్పాటు పూర్తి చేసి సంఘాలను బలోపేతం చేసి ప్రభుత్వం ద్వారా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రస్తుత ప్రభుత్వం ద్వారానే సాధ్యమ వుతుందని వాల్మీకిలకు తెలియజేసి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెడపల్లి పంచాయితీ వాల్మీకి సోదరులు సొసైటీ ఆక్కులప్ప లక్ష్మీనారాయణ, జి నాగప్ప ముద్దుల మహానంద మాజీ సైనికుడు టీ మనోహర్ చెన్నకేశవులు పెద్ద ఆంజనేయులు వీర చిన్నప్ప చెంగల చెన్రాయుడు బిసి వనమకులప్ప ,చెన్న కృష్ణ కేశవ జయచంద్ర కే లక్ష్మీపతి బి బి నాగేష్, మనీ, యోగి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాల్మీకి రాష్ట్రస్థాయి జయంత్యోత్సవాలు

## – ప్రతి ప్రధాన జిల్లా కేంద్రంలో బీసీ భవనాల నిర్మాణాలను చేపడతాం – రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతి ప్రధాన జిల్లా కేంద్రంలో బీసీ భవనాల నిర్మాణాలను చేపడతామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ దగ్గర గురువారం ఉదయం మహర్షి వాల్మీకి విగ్రహానికి మంత్రి ఎస్. సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే.పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరామ్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్, సెక్రటరీ పోలా భాస్కర్, ఐఎఎస్,ఏపి బీసీ వెల్ఫేర్ సంచాలకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఐ.ఏ.ఎస్, మాజీ మేయర్ ఎం.స్వరూప, మాజీ జెడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, తదితరులు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో మార్కెట్ యార్డ్ పక్కనున్న బల్లా కన్వెన్షన్ హాల్లో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి జయంతి ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. .ఈ సభలోఎంపీ, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకునేలా తాను కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద నిర్మించిన బ్రిడ్జికి మహర్షి వాల్మీకి వారధిగా నామకరణం చేయాలని అనంతపురం ఎంపీ కోరారు.మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు అనుమతించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన వాల్మీకులను, బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్నది ఆ వర్గాల చిరకాల కోరికని, ఆ కోరికను తీర్చేందుకు ఎంపీలుగా తామందరూ పార్లమెంట్లో ప్రస్తావించి ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు తీవ్ర కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు అనంతపురం జిల్లాలో నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమ న్నారు. .ఈ కార్యక్రమంలో అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మాజీ మంత్రి ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ, బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర సెక్రటరి పోలా భాస్కర్, జనసేన నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ రామాయణం రచించిన వాల్మీకి మహర్షి గురించి తెలియజేశారు. అనంతరం సభకు విచ్చేసిన మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖుల అందరిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన రామాయణం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఏబీసీడబ్ల్యూవోలు, వార్డెన్ అసోసియేషన్ నాయకులు, వార్డెన్లు, వాల్మీకి సంఘాల నాయకులు,పెద్ద ఎత్తున వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, వాల్మీకులు, తదితరులు పాల్గొన్నారు.





జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నేకొత్తపల్లి,

# భావితరాలకు మార్గదర్శకుడు మహర్షి వాల్మీకి..

## – జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** నేటి తరానికే కాకుండా భావితరాలకు మహర్షి వాల్మీకి జీవితం మార్గదర్శకమని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని సాయి ఆరామంలో జిల్లా తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయుడు వాల్మీకి అన్నారు. నేటి తరంతో పాటు భావితరాలు కూడా అలాంటి మహనీయుని జీవిత చరిత్రను తెలుసుకోవడం ద్వారా సన్మార్గంలో తమ జీవితాల్లో వెలుగు దీపాలను నింపుకోవచ్చునని అన్నారు. ఆదికవి వాల్మీకి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, రామాణం కావ్యం ఎంతో ఆదర్శనీయమైనదని, ఆయన చూపినమార్గంలో పయనించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రస్థాయి వాల్మీకి జయంతోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా అనంతపురంలో నేడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. రామాయణం కావ్యం సమాజంలోని ప్రతి ఒక్కరికి పారాయణ గ్రంథమని తెలిపారు. సమాజ శ్రేయస్సుకు సమ సమాజ స్థాపనకు మహర్షి వాల్మీకి చేసిన కృషి చరిత్ర ఎప్పటికీ మరువదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అంతకుమునుపు ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఆలోచన విధానం ఎంతో గొప్పదని ఆయన సమాజానికి విలువైన గ్రంథాలు అందించారన్నారు. రానున్న రోజుల్లో వాల్మీకి జయంతిని ప్రభుత్వ సెలవు రోజుగా ప్రకటించాలని, పుట్టపర్తిలో వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు, వాల్మీకి కళ్యాణ మంటపం నిర్మాణానికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరగా దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ వాల్మీకి సంఘం ప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిశీలించి ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను జాయింట్ కలెక్టర్ అభినందించి ఆత్మీయ సత్కారం చేశారు.




# భావితరాలకు వాల్మీకి మహర్షి జీవితం మార్గదర్శకం

## – నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి నేటి తరానికే కాక భావితరాలకు వాల్మీకి మహర్షి జీవితం మార్గదర్శకమని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం కొనియాడారు. వాల్మికి మహర్షి జయంతి వేడుకలను పురస్కరించుకుని నగరంలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి మేయర్ మహమ్మద్ వసీం జెడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహితయ ,కార్పొరేటర్ సైఫుల్లా బేగ్ లతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ మానవత విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను రామాయణం అడుగడుగునా మనకు భోధిస్తుందన్నారు. అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన మహెూన్నోతమైన వ్యక్తి ఆదికవి వాల్మీకి మహర్షి అని, పురాణ భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని రచించిన ఘనత పొందారని కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిన్నా, కుళ్లాయి స్వామి, రవి,కాకర్ల శీనా, తదితరులు పాల్గొన్నారు.



# చినుకు పడితే చాలు రోడ్డు చిత్తడి చిత్తడే..

మడకశిర, మేజర్ న్యూస్ : ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పాటు తుఫాన్ ప్రభావం ద్వారా కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారులు బురదమయం అయ్యి అధ్వానంగా మారాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారిలో ఉన్న కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన మూరారాయన పల్లి వద్ద గత మూడు రోజులు కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారి పై గుంతలు ఏర్పడి,ఆ గుంతలలో బురద నీరు చేరడంతో రహదారి అధ్వానంగా తయారైందని స్థానికులు వాపోతున్నారు. ఈ బురద మయమైన రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు. ఆంధ్రా కర్ణాటక సరిహద్దు కావడంతో ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు మరమ్మత్తుల నిర్వహించి, ప్రయాణం సాఫీగా ఉండేలాగా చూడాలని వాహనదారులు స్థానికులు అధికారులను కోరారు.



# కన్నుల పండుగగా వాల్మీకి జయంతి వేడుకలు





**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు, వాల్మీకి యువత, అలాగే మహిళలు పట్టణంలోని వాల్మీకి సర్కిల్లో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక చిన్న మార్కెట్ నుండి వాల్మీకి దేవాలయం వరకు జ్యోతిలను మోసి మహర్షికి సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి మహా పుణ్య కవి, రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడని, వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని వాల్మీకి తన జీవిత కాలంలో పాప పుణ్య కర్మాలను ప్రక్షాళన చేశాడన్నారు. అన్ని ప్రాంతాల్లో ఈ రామాయణ కావ్యం ఎంతో ఆదరణీయం, పూజనీయం, హిందూ ధర్మముల చరిత్ర సంస్కృతి నడవడిక, నమ్మకములు ఆచారములపై అనితరమైన ప్రభావం కలిగి ఉన్నదని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వేలాది మంది సంఖ్యలో వాల్మీకి సంఘం నాయకులు, వాల్మీకి యువత, మహిళలు పాల్గొన్నారు.

# బోనస్ ఇవ్వాలని సీట్ కవర్ ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని బూదిలి వద్ద ఉన్న (సాడిల్స్ సీట్ కవర్ ఫ్యాక్టరీలో) దాదాపుగా 650మంది కార్మికుల పని చేస్తున్నారు,అయితే కార్మికులకు బోనస్ ఇవ్వలేదని కార్మికులు సీఐటీయూ నాయకుల దృష్టికి తెచ్చారు. దీంతో ఫ్యాక్టరీ వద్దకు సీఐటీయూ మండల కన్వీనర్ కమల్ భాష, కార్మికుల దగ్గరకు పోయి ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన చేయడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. గోరంట్ల పోలీస్ స్టేషన్ కు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, సీఐటీయూ మండల కన్వీనర్ కమల్ భాష ఫ్యాక్టరీ యాజమాన్యం సీఐ బోయ శేఖర్ కు కార్మిక సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఫ్యాక్టరీలో కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు, కనీసం భోజనం నాణ్యత కూడా లేకుండా కార్మికులు తింటున్నారని, గతంలో భోజనం సరిగా లేదని కార్మికులందరూ ఫ్యాక్టరీ ముందు ఆందోళన చేయడం కూడా జరిగిందన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయడంతో ఈ పరిస్థితి ఉంది అదేవిధంగా స్థానికంగా ఉన్న కార్మికులకు అతి తక్కువ 9వేల నుండి 11,000 తక్కువ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. బీహార్ బెంగాల్ ఉత్తర ప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు 14 వేల రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తూ స్థానికంగా ఉన్న కార్మికులను శ్రమ దోపిడి చేయి న్న ఫ్యాక్టరీ యాజమాన్యం ఓటి కార్మికులకు ఇష్టం లేకుండా ఓటి బలవంతంగా చేపిస్తున్నారన్నారు. ఈ సమస్యలు అన్నీ కూడా సిఐ శేఖర్ దృష్టికి తీసుకు వచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఫ్యాక్టరీ యాజమానికి, సిబ్బందికి సూచించారు.

## ఘనంగా వాల్మీకి

# మహర్షి జయంతి వేడుకలు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలో వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు అధికారులు నాయకులు ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన చిలమత్తూరు లో జరిగిన వాల్మీకి జయంతి వేడుకలకు మండల కన్వీనర్ రంగారెడ్డి మాజీ కన్వీనర్ నందీషప్ప, మాజీ సర్పంచ్ అశ్వాతప్ప, ముద్దన్న ముఖ్య అధిదులు గా హాజరై స్థానిక రామాలయం లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో ఎంపిడిఓ రమణ మూర్తి, డిప్యూటీ తహసీల్దార్ జగన్నాధం, సీనియర్ అసిస్టెంట్ నేల కోటప్ప, వి అర్ ఓ సత్య వ్రత, పలువురు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు, మండలకేంద్రం లో జరిగిన వాల్మీకి జయంతి కార్యక్రమంలో జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఏ వి. రమణ, ప్రోగ్రాం కమిటీ సభ్యులు అగ్గి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీవితంలో మనిషి ఎలా ఉండాలో రామాయణంలో చూపించిన మహా కవి వాల్మీకి అని కొనియాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి జయంతిని ఒక పండగ ఉత్సవంలా నిర్వహిస్తున్నారని కొనియాడారు. వాల్మీకి రామాయణాన్ని రచించిన మహాకవి అని ఒక భార్య ఎలా ఉండాలో సీతాదేవి రాముని చరిత్ర రామాయణంలో అద్భుతంగా తెలియజేశారన్నారు. అన్నదమ్ములు ఎలా ఉండాలో రామలక్ష్మణులు మిగిలిన తీరును రామాయణంలో ప్రస్తావించారని, అదేవిధంగా నమ్మకస్తుడిగా విశ్వాసపాత్రుడుగా హనుమంతుడు రాముడు అనుబంధాన్ని రామాయణంలో చూపించారని, ఒక దుర్మార్గుడు రావణాసురుడు అప్పట్లో వ్యవహరించిన తీరు చివరకు దుర్మార్గుడు ఏ విధంగా మరణించాడో రామాయణంలో విపులంగా మహర్షి వివరించార ని ఆయన తెలియజేశారు. మానవీయ కథనాలను ప్రపంచానికి అందించిన ఆదికవి వాల్మీకి మహర్షిని కొనియాడారు. వాల్మీకి మహర్షికి ఎవరు సాటి లేరని అలాంటి మహనీయుని జయంతిని పండగ వాతావరణం లో జరుపుకోవడం ఎంతో మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పన్న, ముద్దన్న, లింగప్ప, కిష్టప్ప, వేమా నారాయణ, సత్యనారాయణ, తిరుపాలు, వీరపురం లక్ష్మి దేవి,అంజినమ్మ, మల్లీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ వారికి అభినందనలు

**- బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో పోలీస్ శాఖ వారికి గురువారం నాడు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి మాట్లాడుతూ చిలమత్తూరు మండలంలో ఇటీవల అత్త కోడలు అత్యాచారం కేసులో పోలీసు వారు ఘటన జరిగిన 48 గంటల లోపే నిందితులను పట్టుకొని ప్రజలకు పోలీస్ శాఖపై దృఢమైన విశ్వాసం కలిగే విధంగా పనిచేసి ప్రజల మన్నలను పొందుతున్న హిందూపురం పోలీస్ శాఖ అలాగే జిల్లా ఎస్పీ వి రత్న, హిందూపురం డిఎస్పి మహేష్, హిందూపురం వన్ టౌన్ సిఐ రాజగోపాల్, టూ టౌన్ సిఐ కరీం భాష, రూరల్ సిఐ జనార్ధన్ మరియు సీఐ రామాంజనేయులు, ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు యర్రమంచి మారుతి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సునీల్, యువ మోర్చా నాయకులు రవి, తేజ, కీర్తన్, కదిరెప్ప, మధు, రాఘవ, వినయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మంచేపల్లిలో ఘనంగా పల్లె పండుగ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పందిపర్తి పంచాయతీలో మంచేపల్లి గ్రామంలో ఘనంగా పల్లె పండుగను నిర్వహించారు. గురువారం పల్లె పండుగ లో భాగంగా సిసి రోడ్డు నిర్మాణా నికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ మూర్తి, మాజీ మండల కో ఆప్షన్ పక్రుద్దీన్ సాబ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, జనసేన నాయకులు రహంతుల్లా, సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇబ్రహీం బాబా ఆశ్రమంలో పౌర్ణమి వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని చాకర్లపల్లి లో వెలసిన శ్రీ ఇబ్రహీంబాబా ఆశ్రమంలో గురువారం పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా ఆశ్రమంలోని ఇబ్రహీంబాబా సమాధిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆశ్రమంలోని మహాశివునికి మహా మంగళ హారతి, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. ముదిరెడ్డి పల్లి, ధర్మవరం, సోమందేపల్లి ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తాదులు హాజరయ్యారు.

# జక్కసముద్రంలో పల్లె పండుగ కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరియు ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఉద్దేశంతో సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలంలోని జక్కసముద్రం గ్రామంలో సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణ ఆశ్వర్థ రెడ్డితో పాటు ఇఓఆర్డి శివన్న, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, సచివాలయ సిబ్బందితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గోరంట్లలో నూతన మద్యం షాపులు ప్రారంభం

**- ప్రారంభించిన మంత్రి భర్త వెంకటేశ్వరరావు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన మద్యం పాలసీలో భాగంగా ఇటీవల నిర్వహించిన మద్యం టెండర్లలో దక్కించుకున్న మద్యం షాపులను గోరంట్లలో ప్రత్యేక పూజలు నడుమ ప్రారంభించారు. గోరంట్ల మండలంలో ఉన్న నాలుగు మద్యం షాపులలో భాగంగా ఒక మద్యం షాపు టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ కు మరియు మరొక షాపు వాల్మీకి నాయకులు మరియు బిజెపి నాయకులు బోయ లక్ష్మీనారాయణకు మరో రెండు షాపులు ఈడిగ రవీంద్రనాథ్ గౌడ్ కు దక్కాయి. అందులో భాగంగా వెంకటేశ్వర వైన్స్ మరియు లక్కీ వైన్స్ రెండు మద్యం షాపులను మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, బోయ లక్ష్మీనారాయణ బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, బొట్టుశ్రీనివాసులు, నరేష్, శ్రీనివాసులు, చంద్ర, పచ్చ అశోక్, ఈశ్వర్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, వెంకటేష్, ప్రకాష్, అనుమోలు హరి, కిషోర్ రాయల్, సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రాయల్, జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉద్యోగ నైపుణ్య శిక్షణా కోర్సులను ఆరవ తరగతి నుండి ప్రవేశపెట్టాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు పాఠశాల 10 సంవత్సరాల విద్యా లక్ష్యాన్ని దెబ్బతీస్తుంది అని ఏఐడీఎస్ఓ అభిప్రాయపడింది. 6వ తరగతి నుండి నైపుణ్య శిక్షణా కోర్సులు పెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదనలను చేస్తుంది. దీనిని ఉన్నత విద్య వరకు కొనసాగించాలని ఆలోచిస్తుంది. ఉపాధి అవకాశాలు మెరుగవ్వడం కొరకు తీసుకురావాలనుకుంటుంది. కాని నైపుణ్య శిక్షణ ఇవ్వడం నిజమైన విద్య కాదు. విద్య అనేది "ఒక విద్యార్థిని ఉన్నతమైన వ్యక్తిత్వం కల్గిన వ్యక్తిగా మార్చే పక్రియ." ప్రపంచమంతటా అంగీకరించిన విద్యా సూత్రం ప్రకారం 10వ తరగతి వరకు విద్యార్థులకు ప్రకృతి సమాజం గురించి మౌలిక విషయాలను బోధించాలి. అవసరమైన భాషలు నేర్పించాలి. సాహిత్య అధ్యయనాన్ని అలవాటు చేసి వ్యక్తిత్వ నిర్మాణానికి విలువలు పెంపొందించాలి. 10వ తరగతి తర్వాత మాత్రమే విద్యార్థి ఆసక్తి మేరకు జనరల్ అకాడమిక్ లేదా ఒకేషనల్ - టెక్నికల్-నైపుణ్య శిక్షణ విద్యకు మళ్ళించాలి. అందుకు ఇప్పటికే ఐటిఐలు పాలిటెక్నిక్లు ఉన్నాయి. వేలాది మంది ఐటిఐ, డిప్లమా హోల్డర్లు ఉద్యోగుల కోసం వీధుల్లో తిరుగుతున్నారు. అంతేకాకుండా వేలాది మంది ఇంజనీర్లు, వైద్యులు, ఫార్మసిస్టులు, నర్సులు మొదలైనవారు నిరుద్యోగులుగా మారుతున్నారు. మరికొంత మంది ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ వారి చదివిన కోర్సుకి వారు చేస్తున్న వృత్తి కి సంబంధం లేకుండా ఉంది. అయితే ఇలా ఆరో తరగతి నుంచి పీజీ వరకు నైపుణ్య శిక్షణా కోర్సు ప్రవేశ పెట్టడం వలన ఈ నిరుద్యోగ సమస్యలన్నీ సమసిపోవు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం పరిశ్రమల స్థాపన, ఉద్యోగాలు కల్పించడం పైన ఆధారపడి ఉంటుంది.

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు పాఠశాల 10 సంవత్సరాల విద్యా అసలు లక్ష్యాన్ని దెబ్బతీస్తుంది. కావున 10వ తరగతి వరకు జ్ఞానార్జన, భాషలు, వ్యక్తిత్వ నిర్మాణం తప్ప ఇక మరి ఏమి ఉండరాదు.కావున రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నైపుణ్య శిక్షణా కోర్సులను ఆరవ తరగతి నుండి ప్రవేశపెట్టాలనే ఆలోచనలను విరమించు కోవాలని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేస్తుంది. విద్య గురించి గొప్ప శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్స్టీన్ ఇలా చెప్పారు " ఒక మనిషి కి కొన్ని ప్రత్యేకతలను నేర్పితే అతను ఒక ఉపయోగకరమైన యంత్రంగా మారవచ్చు కానీ ఉన్నతమైన గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా అభివృద్ధి చెందలేడు. విలువలు కోసం విద్యార్థి అవగాహన మరియు అనుభూతిని పొందడం చాలా అవసరం.అతను మంచి యొక్క స్పష్టమైన భావాన్ని పొందాలి. లేకపోతే అభివృద్ధి చెందిన వ్యక్తులా కాకుండా శిక్షణ పొందిన కుక్క ను పోలి ఉంటాడు. ఇలా పోటీ వ్యవస్థ గురించినొక్కి చెప్పడం వలన ఆ వ్యక్తి లో ఉన్నతమైన సంస్కృతి అభివృద్ధి చెందదు.

# విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండే హజ్ యాత్ర కొనసాగించండి

**- మైనార్టీలకు కూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయండి**
**- మైనార్టీలకు గుర్తింపు ఇచ్చిన ఘనత వైఎస్ కుటుంబానిదే - నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** విజయవాడ లో ఎంబార్కేషన్ పాయింట్ కొనసాగించి హజ్ యాత్ర విజయవాడ నుండే కొనసాగించేలా కూటమి నేతలు కృషి చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో రాష్టంలోని ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లాలంటే హైదరాబాద్, బెంగుళూరు నుండి వెళ్లాల్సి ఉండేదన్నారు. హజ్ యాత్రకు సహజంగా 50 ఏళ్ల పైబడి వయస్సు దాటినవారే వెళ్తుంటారని హైదరాబాద్, బెంగుళూరు కు ప్రయాణం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి మైనార్టీ నేతలు తీసుకెళ్లగా విజయవాడ విమానాశ్రయం నుండే హజ్ యాత్రకు వెళ్లేలా చర్యలు చేపట్టారన్నారు. హైదరాబాద్, బెంగుళూరు విమానాశ్రయాల తో పోల్చితే విజయవాడ విమానాశ్రయం నుండి వెళ్లే ఒక్కో హజ్ యాత్రికులపై పడే రూ.83 వేలు అదనపు భారం పడుతుండటంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.14.50 కోట్ల నిధులు విడుదల చేసి 1771 మంది హజ్ యాత్రికులకు రూ.83 వేలు అదనపు భారం లేకుండా ఆర్థికంగా అండగా నిలిచారన్నారు. 2022-2023 హజ్ యాత్రికులకు ఆర్థిక సాయంగా 2873 మందికి రూ,19.52 కోట్లు అందించారన్నారు. అదే విధంగా 2024 లో హజ్ యాత్రికులకు ఆర్థిక సాయం కోసం రూ.14.04 కోట్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ద్వారా విడుదల చేశారని, అయితే రాష్టం నుండి హజ్ యాత్రకు వెళ్లిన 1797 మందికి రూ.9.40 కోట్లు అందాల్సి ఉన్నా నేటికి వారికి అందలేదని,రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి స్పందించి ఆ నిధులను విడుదల చేయించాలని సూచించారు. అదే విధంగా ఈ యేడాది విజయవాడ నుండి హజ్ యాత్రకు వెళ్లేందుకు రాష్టం నుంచి కేవలం 101 మంది మాత్రమే నమోదు చేయించుకున్నారని అదనపు ఆర్థిక భారం రాష్టం నుండి అందుతుందో లేదో అన్న భరోసా లేకనే ఎక్కువ మంది ఆసక్తి చూపడం లేదన్నారు. గత ఎన్నికల సమయంలో హజ్ యాత్రకు వెళ్లేందుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తామని కూటమి నేతలు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు అండగా నిలవడం, అభివృద్ధికి కృషి చేసింది వైఎస్ కుటుంబం మాత్రమేనన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు విద్య, ఉపాధి రంగాలలో అందిస్తే, ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 5 ఏళ్ల పాటు దానిని కొనసాగించడంతో పాటు రాజకీయ ప్రాధాన్యత కల్పించి చట్ట సభల్లో ను, రాజ్యాంగ బద్ద పదవులలోను, నామినేటెడ్ పదవుల లోను ముస్లిం మైనారిటీలకు అమలు చేసి అండగా నిలిచారన్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే విజయవాడ నుంచి యాత్రకు వెళ్లేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ముస్లింల పట్ల పూర్తి చిత్తశుద్ధితో వ్యవహరించిందని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అందించిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. హజ్ యాత్రకు వెళ్లిన వారికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలోని మైనార్టీ పెద్దలు వాటిపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ముస్లిం మైనార్టీలకు అందించే పథకాల గురించి ప్రశ్నిస్తే ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు సమాధానం చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఇషాక్, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పవర్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహానికి రాష్ట్ర వాల్మీకి సంఘం ప్రధాన కార్యదర్శి అంకె ఈశ్వరయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి రామాయణాన్ని రచించి వాల్మీకి ప్రపంచానికి రామాయణ విశిష్టతను తెలియజేశారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలు, దాసరి పవన్ కుమార్, శివయ్య తదితరులు పాల్గొన్నారు. అంకె ఈశ్వరయ్య గోపాలు దాసరి పవన్ కుమార్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ శిక్షణ తరగతులను కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించాలి.. ఎస్టీయు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా 1, 2 తరగతులు బోధించు ఉపాధ్యాయులకు ఇచ్చే ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమాన్ని స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1,2 తరగతులు బోదించు సెకండరీ గ్రేడ్ ఉపా ధ్యాయులకు బోధనా నైపుణ్యాలు పెంపొందించే ఆలోచనతో జ్ఞాన ప్రకాశ్ 60 రోజుల సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా మొదటి విడత శిక్షణ తరగతులను అక్టోబర్ 21 నుండి 26 వరకు శ్రీ సత్యసాయి, నంద్యాల జిల్లాల ఉపా ధ్యాయులకు బిట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హిందూపురం నందు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో చాలా ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్న నేపథ్యంలో విద్యా ర్థులు బోధనకు దూర మయ్యే పరిస్థితి ఉన్నది. బోధనేతర కార్యక్రమాలు ఇప్పటికే ఎక్కువగా ఉన్న పరిస్థితిలో ఈ శిక్షణా కార్యక్రమం వలన మరిన్ని రోజులు బోధనకు దూరమయ్యే పరిస్థితి ఉన్నద ని తెలిపారు. రెసిడెన్షియల్ పద్ధతి శిక్షణ నిర్వహణ వలన ఉపాధ్యాయులు బోధనకు దూరమవ్వడమే కాక అనారోగ్య సమస్య ఉన్న ఉపాధ్యాయు లు, మహిళలు, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్న ఉపాధ్యాయులు ఇతరత్రా సమస్యలున్నవారు శిక్షణలో పాల్గొనడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ రద్దుచేసి ఎఫ్ ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమాన్ని స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించా లని డిమాండ్ చేశారు.

## రంగనాథ్ కుటుంబానికి ఆర్థిక సాయం



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుర్రపు కొండ గ్రామానికి చెందిన రంగనాథ్ ఇటీవలే గుండెపోటుతో మరణించిన విషయం చాలా బాధాకరం అని డివిజన్ ఇంచార్జ్ రమేష్ తెలిపారు.తన కుటుంబానికి డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అండగా ఉన్నామని తెలియజేస్తూ రంగనాథ్ కుటుంబానికి భరోసా ఇస్తూ, డివిజన్ సిబ్బంది భార్య జయమ్మకు ధైర్యం చెప్పారు. గురువారం డివిజన్ వ్యాప్తంగా పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ కలిసి చందాలు వేసుకుని గుర్రపు కొండ గ్రామంలో తన స్వగృహంలో మృతుని భార్య జయమ్మ కు 60 వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం డివిజన్ ఇంచార్జ్ రమేష్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో భాగంగా గుండెపోటుతో మరణించిన రంగనాథ్ మరణ వార్త చాలా బాధాకరమని, డివిజన్ ప్రకృతి వ్యవసాయ కుటుంబానికి చేదు వార్త అని ఆయన తెలిపారు. మానవత్వం మంట కలిసిన ఈ రోజుల్లో డివిజన్ ప్రకృతి వ్యవసాయం సిబ్బంది అందరూ కలిసి కట్టుగా తమ వంతుగా ఆర్థిక సాయం చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఏపీజిఎల్ఐ సమస్యలను పరిష్కరించాలి : ఏపీటీఎఫ్

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఏపీ జి ఎల్ ఐ కార్యాలయంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ పక్షాన ఎపిజిఎల్ఐ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ టి భాస్కర్ ని కలిసి సమస్యల వినతిపత్రం అందజేశారు. సందర్భంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కోనంకి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు సీనియర్ నాయకులు పి. రవికుమార్, గోపాల్ నాయక్, ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగశేషణ, కుల్లాయి రెడ్డి, నాగేంద్ర, నాగరాజు,రఫీ,పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు.ఏపీ జి ఎల్ ఐ ద్వారా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు మెచ్యూరిటీ అయిన బాండ్స్ ను సకాలంలో క్లైమ్ సెటిల్మెంట్స్ చేయడం, పేరుకు ఆన్లైన్ అయినప్పటికీ చాలా సమయం తీసుకుంటుంది గత ఆరు నెలలుగా ఉపాధ్యాయుల యొక్క మెచ్యూరిటీ క్లెయిమ్స్ ఏపీజిఎల్ఐ ఆఫీస్ నందు మేకర్, చెక్కర్, అప్రూవర్ లాగిన్ నందు పెండింగ్లో ఉంచడం జరిగినదనీ నూతనంగా ఏపీజేఎల్ఐ ప్రీమియం మొత్తాన్ని పెంచిన ఉపాధ్యాయుల యొక్క కొత్త బాండ్స్ అసంపూర్తిగా జనరేట్ కావడం జరిగినది వాటిలోని తప్పులను సరి చేసేందుకు సరైన నిబంధన నియమాల్ని రూపొందించలేదనీ, తద్వారా కొత్తగా జారీ చేయబడ్డ ఏపీజేఎల్ఐ బాండ్స్ అన్ని తప్పులతడకగా ఉన్నవి వివిధ అవసరాల రీత్యా ఉద్యోగ ఉపాధ్యాయులు ఏపీ జి ఎల్ ఐ లోన్స్ కు అప్లై చేయడం జరిగినదనీ, గత ఆరు నెలలుగా లోన్స్ ను ఇప్పటివరకు విడుదల చేయకపోవడం , అప్లికేషన్ను త్వరితగతిన పూర్తి చేసి ఏపీజేఎల్ఐ లోన్లు విడుదల చేయాలనీ, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.



# రైతన్నలంటే అలుసా..?

## మద్యం మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదా..?

## బస్సుయాత్రలో సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

**పామిడి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి రైతన్నలంటే అలుసా అని, మద్యం, ఇసుకపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదా అని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మండిపడ్డారు. సాగు నీటి సాధనకై పోరాడుదాం కరువుల నుండి కాపాడుకుందాం పేరుతో సీపీఎం చేపట్టిన బస్సుయాత్ర గురువారం పామిడికి చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం రైతన్నలపై ఎలాంటి శ్రద్ధ చూపలేదన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి రైతులు గట్టిగా గుణపాఠం నేర్పారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం, ఇసుక టెండర్లపై ఉన్న శ్రద్ధ రైతన్నలపై చూపడం లేదని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువల్లో నీరు లేకున్నా పల్లెపల్లెలో మద్యం ఏరులై పారుతోందని నిప్పులు చెరిగారు. సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టాల న్నారు. రైతు



కుటుంబాలకు ఆడపిల్లలను సైతం ఇవ్వలేనంత దుస్థితి ఏర్పడిందన్నారు. రైతులందరూ ఐకమత్యంతో పోరాడితే సమస్యలు యుద్ధప్రాతికన పరిష్కారమవుతాయన్నారు. ఈ నెల 21న కలెక్టర్ ఆఫీసు వద్ద చేపట్టిన మహాధర్నాకు రైతులు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అనిమిరెడ్డి, గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, సీపీఎం మండల కార్యదర్శి మల్లేష్, రైతు సంఘం అధ్యక్షులు మ ఎత్యాలు, నాయకులు చంద్రశేఖర్రెడ్డి, నిర్మల, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకుడు కాదలూరు మోహన్ రెడ్డి

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని కాదలూరు పంచాయతీ లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడు కలకు టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి పాల్గొని, వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి వాల్మీకి సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాదలూరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ మూల రచయిత, అదికవిగా, వ్యాకరణ ప్రసిద్ధిగాంచిన కవిగా పెరు పొందిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ప్రభుత్వం పండుగగా నిర్ణయం తీసుకోవడం పట్ల సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహా నికి పూలమాల లో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.



## సీఐ చిన్న గౌస్ ను కలిసిన మాల మహానాడు ప్రతినిధులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఉరవకొండ గ్రామీణ సీఐ చిన్న గౌస్ ను మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు తన ప్రతినిధులతో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక మాల మహానాడు సభ్యులు రాము, సుధాకర్, శివ, కృష్ణ, మోహన్, కేశన్న, సన్నీ తో కలిసి మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు రూరల్ సీఐ చిన్న గౌస్ ను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితుల పక్షాన సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గంలో దళితుల పట్ల జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాల పట్ల తక్షణం స్పందించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీఐ చిన్న గౌస్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యపలాకాలకు తావు లేదని, అలాంటి వాటిని ఉపేక్షించేది లేదని తెలిపారు. ముఖ్యంగా పేదల పక్షాన వారికి న్యాయం జరిగే విధంగా తన వంతు సేవలందిస్తానని సీఐ చిన్న గౌస్ తెలిపారు.

# మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శనీయం

## - శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహర్షి వాల్మీకి జీవితం మనందరికీ ఆదర్శనీయ మని, పామరుడుగా ఉన్నటువంటి ఒక వ్యక్తి సన్మార్గంలో నడిచి ఆ భగవంతుని కృప పొంది, సాక్షాత్తు రామాయణాన్నే రచించగలిగెంత స్థితికి ఎదగడం గొప్ప విషయం అని శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల స్థానిక బస్టాండ్ ఆవరణం వద్ద వాల్మీకి మందిరంలో స్థానిక సర్పంచ్, వాల్మీకి సంఘం నాయకులు వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించగా ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని మహనీయుని విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో వాల్మీకులు, బోయలు ఆరాధ్య దైవంగా భావించే వాల్మీకి మహర్షి జయంతిని వారి సమక్షంలో, తమ స్వగ్రామంలో జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మహర్షి వాల్మీకి అడుగుజాడల్లో నడిచి, సన్మార్గాన ఉన్నత స్థితికి ఎదగడానికి ప్రయత్నించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొనకొండ్ల గ్రామ సర్పంచ్ నంచర్ల ఇందిరమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్ర, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ నాయకులు చుక్కా రాజు, బోయ రాంబాబు స్థానిక వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# నిమ్మగల్లులో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల వైకాపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదని, గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసి, సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాకతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు మహర్దశ పట్టుకుందని నిమ్మగల్లు తెదేపా నాయకులు అన్నారు. గురువారం మండలంలోని నింబగల్లు గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ హాజరయ్యారు. స్థానిక తెదేపా నాయకులు కొంకా సిద్ధప్ప, కలవకూరి వెంకటేష్, జెట్టి సూరిబాబు, కొంక హనుమంతు ఎంపీడీవో చేతుల మీదుగా గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ 15 లక్షల నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి గ్రామంలో అవసరమైన సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇతరత్రా మౌలిక వసతుల కల్పన కోసం భారీ ఎత్తున నిధులు మంజూరు చేయడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. సిమెంటు రోడ్డు నిర్మాణంలో భాగంగా నిమ్మగల్లు గ్రామానికి రూ.15లక్షల ఉపాధి హామీ కాంపోనెంట్ నిధుల మంజూరుకు తన వంతు కృషి చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు గ్రామస్తుల తరపున తెదేపా నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శిల్ప, బాల వెంకటేశులు, స్థానిక తెదేపా నాయకులు నేలపాటి అంజి, ఏరూరు పర్వతప్ప, కావలి తిమ్మరాజు, ఉండబండ సురేష్, పుల్లన్న, రామలింగ, కొంక రవికుమార్, మీనుగ సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ అనుసంధానం త్వరత్వరగా పూర్తి చేయాలి - ఆర్డీవో వినూత్న



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆవులెన్న సహకార సంఘం సొసైటీలోఉన్న రైతు ల మెంబర్లను ఆధార అనుసంధాన్ని త్వర త్వరగా పూర్తిచేయాలని ఆవులెన్న సొసైటీ సహకార సంఘం సీఈవో మల్లికార్జునకు ఆర్డీవో వినూత్న సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వినూత్న మాట్లాడుతూ ఆవులెన్న సొసైటీ సహకార సంఘంలో 6465 మంది మెంబర్లు ఉండగా 11 27 మంది అప్డేట్ అయినావని తెలిపారు. ఇంత నెమ్మదిగా చేస్తే మిగతావి ఎప్పుడు ఆధార అనుసంధానం చేస్తారని మిగిలినవి త్వరలోనే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షర్మిల, సర్పంచు రామ్మోహన్ చౌదరి, వీఆర్వోలు, సీఈఓ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే సమస్యలపై గ్రామ సభలో సమస్యల పరిష్కారం

**పరిగి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశముల మేరకు పరిగి మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాలలో 18-10-2024 నుండి 25-10-2024 వరకు బందార్లపల్లి విట్టపల్లి సంగమేశ్వరపల్లి ఎర్రగుంట కొడిగెనహళ్లి శాసన కోట గణపతిపల్లి ఏడు గ్రామల్లో యందు రీసర్వే నందు సమస్యల గురించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్వో హసీనా సుల్తానా ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఆయా గ్రామసభలకు మండల సర్వేయరు గ్రామ రెవిన్యూ అధికారి గ్రామ సర్వేయరు, రెవిన్యూ అసిస్టెంట్ హాజరవుతారు. రైతులు వారి భూములకు సంబంధించి కొలతలలో గానీ విస్తీర్ణం లో గానీ సమస్యలు ఉంటే అర్జీ రూపంలో గ్రామసభ నందు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

## - మండల వైద్యాధికారి తరుణ సాయి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంగా మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి తరుణ సాయి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాధులు దరి చేరకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు అధిక వర్షాలు మరియు వరదల వల్ల వచ్చే కాలానుగుణ వ్యాధులైన మలేరియా డెంగ్యూ మరియు డయేరియా వంటి వ్యాధుల నుండి రక్షణ పొందడానికి ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని చికిత్స కంటే నివారణ ఉత్తమమని అన్నారు వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటిని త్రాగాలని కూరగాయలు పండ్లు మంచినీటితో కడిగిన పిమ్మట ఉపయోగించవలెనని ఆహార పదార్థాల పైన త్రాగే నీటి పైన మూతలు ఉంచాలని శుద్ధి చేసిన నీరు త్రాగుటకు వాడాలని ఆహారము వండుటకు వడ్డించుటకు ముందు మలవిసర్జన తరువాత చేతులు సబ్బుతో శుభ్రపరుచుకోవాలని తెలియజేశారు. వండిన ఆహారాన్ని నిల్వ ఉంచి మరునాడు భుజించరాదని బయట అంగళ్ళలోని తినుబండారాలను తినకూడదని ఈగలు వాలినటువంటి ఆహార పదార్థములు తినరాదని అన్నారు. అదేవిధంగా దోమలు వృద్ధి చెందకుండా ఇంటి లోపల మరియు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని ఇంటి కిటికీలకు తలుపులకు జాలరీలు బిగించుకోవాలని ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలని నీరు నిలువ ఉంచే తొట్టెలను ప్రతి శుక్రవారం ఖాళీ చేసి శుభ్రపరచి మరుసటి రోజు నింపుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలలో టైర్లు ఖాళీ తొట్టెలను కొబ్బరి చిప్పలను ఉంచకూడదని సాయంకాలం పూట వేపాకు పొగను వేసుకోవాలని సూచించారు వర్షాకాలం నందు ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులు నివారించడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.

# తడిసిన విద్యుత్ స్తంభాలను తాకవద్దు

## విద్యుత్ వైర్లకు దూరంగా ఉండండి

### విద్యుత్ ఏఈ మహమ్మద్ సలీం



**శెట్టూరు, మేజర్ న్యూస్** : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి తుఫాను కారణంగా భారీ వర్షాలు మండల వ్యాప్తంగా కురుస్తున్నాయని ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏఈ మహమ్మద్ సలీం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ స్తంభాలను తాకవద్దని అలాగే తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని రైతులు తడిసిన చేతులతో విద్యుత్ స్టార్టర్లను మోటార్లను కానీ తాకవద్దన్నారు. విద్యుత్ లైన్ కు తగులుతున్న చెట్లను సైతం ముట్టుకోరాదని తెలియజేశారు. ఇంట్లోని స్విచ్ బోర్డులు సైతం తడిసిన చేతులతో తాకవద్దన్నారు ఉతికిన బట్టలను ఇనుప తీగలపై వేయరాదని చిన్న పిల్లలను కరెంట్ స్తంభాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తొలగించాలని కరెంటు స్తంభం క్రింద నిలబడి సెల్ఫోన్లో మాట్లాడకూడదని వివరించారు ఏమైనా విద్యుత్ సమస్యలు వస్తే వెంటనే లైన్మెన్ కు కానీ విద్యుత్ సబ్స్టేషన్కు కానీ ఇతర అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అంతేకాకుండా ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువులను ముట్టుకోవాలని వర్షం పడుతున్నప్పుడు టీవీ ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ల స్విచ్ లను ఆఫ్ చేయాలని లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందని ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ డ్యామేజ్ అయి ఉంటే సంబంధిత అధికారులు జేఎల్ఎం ఏఎల్ఎం లైన్ మాన్ లేదా ఏఈ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.

## వాల్మీకి మహర్షి విగ్రహానికి నివాళులర్పించిన జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ పట్టణంలోని మార్కెట్ సమీపంలో గల వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి పవిత్ర రామాయణాన్ని కానుకగా ఇచ్చిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి శతకోటి వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కసాపురం నందా, సుబ్బయ్య, గాజుల రాఘవేంద్ర, మైనార్టీ నాయకుడు దాదు, రామకృష్ణ, అల్లు రవి, పార్ష, సూరి, రాణా ప్రతాప్ నాయక్ పాత్రికేయుడు గంగాధర్, వాల్మీకి సంఘం నాయకులు కుల్లాయప్ప, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## చెర్లోపల్లిలో పొలంబడి కార్యక్రమం



**అమడగూరు, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయాధికారి వెంకటరమణాచారి రైతులకు అవగాహన కల్పించారు. అయన మాట్లాడుతూ రైతులకు వేరుశనగ పంటలో ఆరోగ్య కరమైన పంట ఉత్ప త్తులను పెంచడం, ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలు పెంచడం, రసాయన పురుగు మందులను అవసరం మేరకే వాడుతూ పండించిన పంట ఉత్పత్తులకు ఇండి గ్యాపు సర్టిఫికెట్ పొంది అధిక ధరలకు మార్కెటింగ్ సౌకర్యం రైతులు పొందగలరని తెలిపారు. వేరుశెనగ పంటలో ట్రైకో డేర్మా విరిడితో విత్తన శుద్ధి చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, ఆకు ముడత పొగాకు లద్దె పురుగు, తిక్క ఆకు మధ్య తెగులు లక్షణాలు వాటి నివారణ చర్యలు వివరించారు. వేరుశనగ పూత దశలో ఉన్నప్పుడు ఎకరానికి 200 కేజీల జిప్సం వాడినచో గింజ బరువు నూనె శాతం పెంచుకొని అధిక దిగుబడులు పొంద వచ్చున్నారు. ఈ కార్యక్రమం లో హార్టీకల్చర్ అసిస్టెంట్ అపర్ణ, జడ్పీఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని జరుపుకోవడం హర్షనీయం

## వాల్మీకి బోధనలు ఆచరణీయం

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ఆదికవి వాల్మీకి రచించిన రామాయణ మహాకావ్యం ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచిందని, కుటుంబ విలువలు, పితృ వాక్య పరిపాలన, సోదర భావం, భార్యాభర్తల అన్యోన్యత రామాయణ మహాకావ్యం లో ఇనుమడింప చేసిన మహర్షి వాల్మీకి భావితరాలకు ఆదర్శనీయుడని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, పార్టీ మండల కన్వీనర్ ఎన్. విజయ భాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పార్టీ సీనియర్ నాయకులు దేవినేని పురుషోత్తం, మండల పార్టీ కార్యదర్శి జంగడి గోవిందు తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను గురువారం పట్టణముతో పాటు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెరువు కట్ట సుంకులమ్మ దేవాలయం నుంచి వాల్మీకి కళ్యాణమండపం మహర్షి దేవాలయం వరకు ప్రధాన రహదారి వెంబడి ఆదికవి వాల్మీకి ప్రతిమను ఊరేగించారు. అనంతరం అక్కడ వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపారు. వాల్మీకి ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించేందుకు ఇండియా కూటమి తమ నిర్ణయం ప్రకటించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వాల్మీకి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, వాల్మీకుల ఐక్యంగా మెలగాలని వక్తలు సూచించారు. వాల్మీకి బోధనలు నేటి తరానికి చేరితే సమాజంలో మానవత్వం పరిమళిస్తుందని తెలిపారు. ఇతిహాసంలో ఒకటైన వాల్మీకి



రామాయణం సమాజానికి శాశ్వత సందేశంగా నిలిచిందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చరిత్రకు రామాయణం పునాది లాంటిదని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వజ్రకరూరు మండల కేంద్రం తో పాటు కొనకొండ్ల, చిన్న హోతూరు, ఉరవకొండ మండలం రాకెట్ల, పెద్ద ముష్టూర్, విడపనకల్ మండల కేంద్రం తో పాటు గడేకల్లు గ్రామంలో మహర్షి వాల్మీకి విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ప్రతినిధులకు ఇంద్రావతి మాజీ సర్పంచ్ ఓబులేసు, నాయకులు ఇంద్రావతి సుధాకర్, జల్లిపల్లి శ్రీనివాసులు, ఇంద్రావతి ఓబులేసు, ఆమిద్యాల ఆనంద్, మాజీ వార్డు సభ్యుల ప్రభాకర్, ఏపీటీఎఫ్ నాయకులు హనుమప్ప, రాయంపల్లి ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుంకన్న, తెదేపా ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పల్లె పండుగ వారోత్సవాలు

## హాజరుకానున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ వారోత్సవాలను ప్రతి పంచాయతీ లోనూ నిర్వహిస్తోంది. అందులో భాగంగానే శుక్రవారం మండలంలోని ఓడిసి పంచాయతీలో పాటు సున్నం పల్లి పంచాయ తీలో పల్లె పండుగ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

## ఎస్సై మల్లికార్జున రెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సై మల్లికార్జున్ రెడ్డి హెచ్చరించారు . గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సై మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారుల సూచన మేరకు మండల వ్యాప్తంగా ఎవరైనా బెల్ట్ షాపులో కోసం అధిక మొత్తంలో డిపాజిట్ వసూలు చేసి, బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా నూతన మద్యం విధానాన్ని అమలు చేసిందని తదనుగు ణంగా మద్యం దుకాణాలు నిర్వహించాలన్నారు. ఓడిసి లో ఉన్న రెండు మద్యం దుకాణాలను ఊరి బయట నిర్వహించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్నం దున మద్యం దుకాణాలు నిర్వహించారని తెలిపారు. చట్ట విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరంగా వ్యవహరిస్తామన్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో వరుస చోరీలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా మండలం వదిలి ఇతర ఊర్లకు వెళితే తగు జాగ్రత్తలు కోవాలని, పోలీసుల కైనా తెలపాలన్నారు. వీటితోపాటు ఇటీవల కాలంలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, వారికి హాని తలపెట్టిన ప్రభుత్వ పరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి, ప్రయాణ సూచనలు పాటించి ప్రమాదాలు బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు.

# కన్నుల పండువగా వాల్మీకి జయంతి వేడుకలు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణం వద్ద ఉన్న వాల్మీకి దేవాలయంలో గురువారం కన్నుల పండుగగా వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు నిర్వహించారు. వర్షాన్ని లెక్కచేయకుండా భక్తజనం తరలివచ్చి పూజలు నిర్వహించి,చందాలను సమర్పించారు. వాల్మీకి ఉత్సవ విగ్రహానికి పలు పార్టీల రాజకీయ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వాల్మీకి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** : మండలంలోని రామస్వామి నాయక్ తండాకు చెందిన లక్ష్మనాయక్ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న హిందూపురం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమలత తండాకు చేరుకొని మృతుడి భౌతికకాయం పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు కు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

# అదుపుతప్పి ఆటోను ఢీకొన్న బొలెరో వాహనం.

## ఆరుగురికి తీవ్ర గాయాలు.



**మడకశిర, మేజర్ న్యూస్** : స్థానిక పట్టణ పరిధిలోని పాలిటెక్నికల్ కళాశాల వద్ద గురువారం బొలెరో వాహనం ఆటోను ఢీకొన్న ఘటనలో ఆరు మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యా యి.గోవిందాపురం నుండి మడకశిరకు వస్తున్న ఆటోను మడకశిర నుండి మధుగిరి వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 6 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా అక్కడున్న స్థానిక ప్రజలు వారిని వెంటనే హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కొడిగెనహళ్లి పంచాయతీ కార్యదర్శిగా అరుణ




**పరిగి మేజర్ న్యూస్** : పరిగి మండల పరిధిలోని కొడిగేనహళ్లి మేజర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా కె అరుణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె సిగుపల్లి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ అదనంగా కోడిగినహళ్లి మేజర్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తారు పరిగి మేజర్ పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శిగా పనిచేసిన ఆమె బదిలీపై సిగుపల్లి, కొడిగేనహళ్లి గ్రామ పంచాయతీల కార్యదర్శి బాధ్యతలను గురువారం స్వీకరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పంచాయతీ పరిధిలోని కూటమి నాయకులు ఆమెకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రవీణ్ రెడ్డి కిష్టప్ప ఆనంద్ కుమార్ మండల కన్వీనర్ గోవిందరెడ్డి మాజీ ఎంపీటీసీ సోమప్ప కిష్టప్ప ప్రవీణ్ కుమార్ రెడ్డి భూషణ్ ఆనంద్ కుమార్ సతీష్ వెంకట రాముడు జనసేన నాయకులు శివ నారాయణస్వామి పాల్గొన్నారు.






# వాల్మీకుల డిమాండ్‌ను పార్లమెంట్‌లో వినిపించాలి

**– జిల్లా ఎంపీలు ఇందులో చొరవ తీసుకోవాలి – వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**

**– ఆరోజు కాల్వ శ్రీనివాసులతో కలసి ఎస్టీ జాబితా కోసం కృషి చేశాం – వారి చిరకాల కల నెరవేరాలని ఆశిస్తున్నాం.. ఎమ్మెల్యే**

**అనంతపురం మేజర్ న్యూస్ :** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలని.. ఈ విషయంలో జిల్లా ఎంపీలు చొరవ తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపు రం నగర శివారులోని బల్లా కన్వెన్షన్ హాల్లో జరిగిన వాల్మీకి మహర్షి రాష్ట్ర స్థాయి జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఎం పీలు, ఎమ్మెల్యేలు, అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో తాను, కాల్వ శ్రీనివాసులు మంత్రులుగా ఉన్నప్పుడు జిల్లాలోని మెజార్టీ జనాభా ఉన్న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన కూడా ఆ రోజు సానుకూలంగా స్పందించి.. అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. కానీ ఈ అంశాన్ని పార్లమెంట్ కు తీసుకెళ్లి.. వాల్మీకుల ఆకాంక్ష నెరవేరే సమయానికి ప్రభుత్వం మారిందన్నారు. గత ప్రభుత్వంలో ఈ అంశంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన కులాల్లో బోయలు ఉన్నారన్నారు. వారి కోసం ఉమ్మడి జిల్లా ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ చొరవ తీసుకుని పార్లమెంట్ లో ప్రస్తావించాలన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై పార్లమెంట్ లో వాల్మీకుల గళాన్ని వినిపించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి వాల్మీకుల పై ఎంత ప్రేమ చూపుతున్నారని.. అందుకే రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో ఈ పండుగను జరుపుకునే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# శిక్షణ పేరిట ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయవద్దు..

## – డీఈఓ కి ఏపిటిఎఫ్ వినతి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శిక్షణ కార్యక్రమాల పేరిట ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయవద్దని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. గురువారం ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ని వరలక్ష్మిని కలిసి వినతి పత్రం సమర్పించారు. 1, 2 తరగతులను బోధించే ఉపాధ్యాయులకు ఈనెల 21 నుండి 26 వరకు ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఇస్తున్నట్లు తెలియవచ్చిందన్నారు. ఈ రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం వల్ల వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సీనియర్ ఉపాధ్యాయు లు, బాలింతలు, చిన్నపిల్లల తల్లిదండ్రులు, అలాగే వృద్ధులైన తల్లిదండ్రుల బాధ్యతలను చూసు కోవాల్సిన ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడికి గురి అవుతారన్నారు.కనుక రిసోర్స్ పర్సన్ లకు ముందుగా శిక్షణ ఇచ్చి, వారి ద్వారా ప్రతి మండలాల్లో గాని లేదా రెండు మూడు మండలాలకు కలిపి గాని శిక్షణ ఇవాలన్నారు. ఇదే పద్ధతిలో టి ఏ ఆర్ ఎల్ శిక్షణ, టీచ్ టూల్ పై శిక్షణలను ఇవ్వడం జరిగిందని,



కావున శిక్షణల పేరిట ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయవద్దని, మండలాలలో అవే శిక్షణలను ఇప్పించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ రాష్ట్ర కౌన్సిలర్లు సర్దార్ వలి వెంకటరమణ జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప నాయకులు రంగనాయకులు సూర్యనారాయణ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 22న బీసీ కార్పొరేషన్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా ను జయప్రదం చేయండి

## ఏపి చేతివృత్తదారుల సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య పిలుపు

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఈనెల22వ బీసీ కార్పొరేషన్ దగ్గర ఉదయం 11 గంటలకు ధర్నా ను జయప్రదం చేయాలని ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య పిలుపునిచ్చారు. గురువారం నీలం రాజశేఖర్ రెడ్డి కార్యాలయంలో ఆంధ్రప్ర దేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. . ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య మాట్లాడుతూ... బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకుండా చేతి వృత్తిదారులందరినీ నిరాశకు గురి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజులు అవుతున్న ఇంతవరకు కార్పొరేషన్లకు నిధులు ఇవ్వడం లేదు అణగారిన వర్గాలకు 50 ఏళ్లు పైబడిన వాళ్లకు పింఛన్ ఇస్తామని ఇంతవరకు రావడం లేదన్నారు. పింఛన్ వెంటనే అమలు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు కార్పొరేషన్లు నిధులు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము కార్పోరేషన్లకు నిదులిచ్చి చేతి వృత్తిదారులు అందర్నీ ఆదుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరి కృష్ణ, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు భాష, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు సి. నాగప్ప, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి సి ఆదినారాయణ,నగర గౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# కదిరిలో భారీ వర్షం.. పలు వీధులు జలమయం

కదిరి, మేజర్ న్యూస్:తుఫాను ప్రభావం కారణంగా గురువారం సాయంత్రం దాదాపు గంటపాటు కదిరి పట్టణంలో భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా పట్టణంలోని నల్లగుట్ట వీధి ,కల్లంగడి వీధి, జొన్నా వీధి, వలి సాబ్ రోడ్, హిందూపురం క్లాస్ ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచి పోయింది. కాలువలు చిన్నవిగా ఉండడం నీరంతా రోడ్డుపైనే ప్రవహించింది. వలి సాబ్ రోడ్డు నందు ఈ పరిస్థితి మరింత దారుణంగా మారింది. అలాగే పట్టణంలోని శ్రీమత్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సైతం వర్షపు నీరు చేరింది. భారీ వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఇప్పటికే సూచించడంతో ప్రజల సైతం ఒగింత భారీ వర్షానికి ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని అధికారులు ఇప్పటికే సూచించడం జరిగింది.

# గుప్త నిధుల కోసం తవ్వకాలు?

## – మండలంలో పుకార్లు.. షికార్లు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిన్నకోట్ల గ్రామ శివా రులో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు మండల వ్యాప్తంగా గురువారం పుకారు.. షికారు చేయగా.. ఈ ఘటన మండలంలో కలకలం సృష్టించింది. గ్రామ స్తుల కథనం మేరకు.. వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నకోట్ల గ్రామ శివారులో ఓ రైతు పొలంలో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు సుమారు ఐదు అడు గుల తవ్విన గోతిని, సమీపంలో నిమ్మకా యలు, క్షుద్ర పూజ లకు వినియోగించే సామాగ్రిని గ్రామస్తులు గుర్తించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వి ఉంటారని గుసగుసలు మొదలు కావడంతో... మండల వ్యాప్తంగా విస్తరించి స్థానికులు చుట్టుప్ర క్కల వారు పెద్ద ఎత్తున ఆ స్థలానికి చేరుకొని పరిశీలిం చారు. తవ్వకాలు చేసిన ప్రదేశంలో గతంలో ఎటువంటి నిర్మాణాలు గానీ, దేవాలయం గానీ లేవని గుర్తుతెలియని వ్యక్తులు ఎందుకు గొయ్యి తవ్వారో తెలియడం లేదంటూ పలువురు చర్చించు కున్నారు. ఈ సమాచారం అందుకున్న గ్రామ పెద్దలు, పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.



# పట్టణంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## హాజరైన వైకాపా సమన్వయ కర్త ఈరలక్కప్పా



మడకశిర,మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం స్థానిక పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్పా పూలమాలలు వేసి నివాళులర్పించారు. .ఈ సందర్భంగా లక్కప్ప మాట్లాడుతూ, వాల్మీకి వేటగాడిగా జీవనం సాగించే ఒక సాధారణ వ్యక్తి అని ఆయనతెలిపారు. పురాణాలలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన రామాయణాన్ని రచించి గొప్ప మహర్షి గా వాల్మీకి ప్రసిద్ధి చెందారు అని ఆయన అన్నారు.వాల్మీకి రచించిన రామాయణం ఆధారంగానే కొన్ని వందల సంవత్సరాలుగా ప్రజలు రాముడి పరిపాలన,తన రాజ్య ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భావించే ఒక రాజు వ్యక్తిత్వం, రాముడి వీరత్వ%శీ% గురించి తెలుపుట కు వాల్మీకి రచించిన రామాయణమే కారణమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ జయరాజ్,వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి,కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర,అన్సర్ ఖాన్,వైకాపా నాయకులు సత్యనారాయణ,నాగరాజుగౌడ్,సతీష్ రెడ్డి,నాగరాజు, పాల్గొన్నారు.



ఆశ్వయుజమాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారం అనంతపురం 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరములో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము ఆలయ రుత్వికులు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భక్తులు వ్రతం ఆచరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

# చిలమత్తూరు గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే మధుర కావ్యం రామాయణం. వంటి గొప్ప కావ్యాన్ని రచించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా చిలమత్తూరు గ్రంథాలయం నందు ఆయన జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి ఆర్ మల్లికార్జున మాట్లాడుతూ పురాణ భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని రచించిన ఘనత పొందిన వాల్మీకి మహర్షి జన్మదినాన్ని వాల్మీకి జయంతిగా జరుపుకుంటారు. హిందూ సంప్రదాయంలో, వాల్మీకి గొప్ప కవులు మరియు ఋషులలో ఒకరిగా గౌరవించబడ్డారు. అతని రచనలలో ఒకటైన రామాయణం శ్రీరాముడు, అతని భార్య సీత మరియు వారి సహచరుడు హనుమంతుని కథను చెబుతుంది. భక్తితో, భక్తులు వాల్మీకి జయంతిని స్మరించుకుంటారు, ఇది ప్రార్థన చేయడానికి, రామాయణం నుండి పద్యాలను పఠించడానికి మరియు ఇతిహాసం బోధించే పాఠాలు మరియు ఆదర్శాలను పరిగణనలోకి తీసుకునే రోజు. ఇది జ్ఞానం, నైతికత మరియు రామాయణం నేర్పిన శాశ్వతమైన పాఠాల వేడుక. మహర్షి వాల్మీకి దేవాలయం గురించిన వాస్తవాలు వాల్మీకి మహర్షి యొక్క అతిపెద్ద పండుగ చెన్నైలోని తిరువాన్మియూర్‌లో ఉంది. ఇది 1,300 సంవత్సరాల పురాతన దేవాలయం. మహర్షి వాల్మీకి రామాయణాన్ని పూర్తి చేసిన తర్వాత ఈ ప్రదేశంలో విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత ఆయన పేరు మీద ఆలయాన్ని నిర్మించారు. ప్రతి సంవత్సరం మార్చిలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. పౌర్ణమి నాడు, ప్రతి నెల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించబడతాయి. మరుందీశ్వర ఆలయం మహర్షి వాల్మీకి ఆలయాన్ని పర్యవేక్షిస్తుంది. చోళ సార్వభౌమాధికారం సమయంలో, మరుందీశ్వర ఆలయం నిర్మించబడింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మల్లికార్జున మరియు వాల్మీకి రాజు విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



మడకశిర మేజర్ న్యూస్ఎ : ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు పల్లె పండగ కార్యక్రమాన్ని మండలంలోని యు రంగాపురం గుండుమల కదిరేపల్లి గ్రామాలలో పల్లె పండగ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన టిడిపి నాయకులు,ఈ పల్లె పండగ కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా విచ్చేసిన, చంద్రప్ప, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,సర్పంచ్ కరియప్ప,మాజీ సర్పంచ్ నారాయణ,శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు,పాల్గొనడం జరిగింది.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వాల్మీకి దేవాలయంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి చిత్రపటాన్ని ట్రాక్టర్లో కొలువుదీర్చి మంగళ వాయిద్యాల నడుమ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. ఈ వేడుకలకు ఈఓ గో పాల్ హాజరై వాల్మీకులకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు

# స్కౌట్ విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు

లేపాక్షి మేజర్ న్యూస్:- రాష్ట్రస్థాయిలో జరిగే స్కౌట్ తృతీయ సోపాన్, రాజ్య పురస్కార టెస్టింగ్ క్యాంపు శుక్రవారం నుండి మంగళవారం వరకు మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించినట్లు విద్యాశాఖ అధికారులు నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది విద్యార్థిని విద్యార్థులు స్కౌట్ క్యాంప్ నందు పాల్గొంటున్న సందర్భంగా భోజన సౌకర్యార్థం ఎంఈఓ నాగరాజు నాయక్, ఆర్గనైజేషన్ టీం కలిసి లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ దృష్టికి తీసుకువెళ్లి ,తమ వంతు సహకారం అందించాలని కోరగా, వెంటనే ఆయన స్పందించి రమా మనీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాంపు మొదటి రోజు నుండి ముగింపు వరకు కూడా మార్నింగ్ టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాత్రిపూట భోజనం తన సొంత నిధులతో వెచ్చించి ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. ఇంత గొప్ప రాష్ట్రస్థాయి కార్యక్రమం లేపాక్షి మండలంలోని పులమతి పాఠశాలల్లో జరుగుతున్న సందర్భంగా స్కౌట్ క్యాంపు లో పాల్గొనే దాదాపు 180 మంది విద్యార్థిని విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించినందుకు ఆర్గనైజేషన్ టీం వారు , మండల ఎంఈఓ నాగరాజు నాయక్ , ఆలయ కమిటీ చైర్మ న్ రమానందన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ సార్థ జ్ఞానేశ్వరి గ్రంథం ఆవిష్కరణ



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని డబ్బీదార్ ఫిర్కా పాండురంగస్వామి దేవాలయం నూతన ప్రాంగణం లో శ్రీ సార్థ జ్ఞానేశ్వరి తెలుగు అనువాద గ్రంధంను పండరీపురం వార్కరి సాంప్ర దాయ గురు పరంపర అధిపతి ఎనిమిదవ గురువు గోపాల్ తుకారం వాస్కర్ మహారాజ్ గురువారం ఆవిష్కరించారు. ముందుగా ఈ గ్రంథం ప్రతులను దండి భజనతో పట్టణ పురవీధుల గుండా నగర ప్రదక్షిణ చేశారు. ఆవిష్కరణ అనంతరం భక్తులచే పారాయణం చేయించారు. ప్రతి ఇంట నిత్య పారాయణం, పూజలుజర గాలన్న ఉద్దేశ్యంతో భావసార క్షత్రియభజన మండలి ఈ గ్రంధాన్ని అచ్చు వేయించినట్లు వారు తెలిపారు. తొలి ప్రతిని డబ్బీదార్ ఫిర్కా అధ్యక్షులు శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణు గోపాలరావు, ముకుందరావు, రవీంద్రనాథ్, మురళి, జగదీష్, దత్తు, కుమార్ పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపీడీవో



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని బూరుగుపల్లి పంచాయతీ ఎరుగుపల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డుతో పాటు కల్వర్టు నిర్మాణ ఏర్పాటుకు జరిగే ప్రాంతాన్ని గురువారం ఎంపీడీవో పోలప్ప పరిశీలించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. అందులో భాగంగానే పంచాయ తీలో సిమెంట్ రోడ్లు, కల్వర్టు నిర్మాణాలు చేపట్టడం జరుగు తుందని ఎంపీడీవో పోలప్ప వివరించారు. కదిరి రూరల్ మండలంలోని ప్రతి పంచాయతీ అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందని ఎంపీడీవో పోలప్ప తెలిపారు. కార్యక్రమంలో పిఆర్డిఈ మధు, ఎంఈఓ గుప్తా, క్వాలిటీ కంట్రోల్ తులసి ప్రసాద్, సర్పంచ్ భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి చిత్రపటానికి ఘన నివాళులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలో గురువారం వాల్మీకి రిజర్వేషన్ సమితి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు బోయ జయచంద్ర వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి రిజర్వేషన్ సమితి చిలమత్తూరు మండల అధ్యక్షుడు తెగేపల్లి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకుడు ఎస్ లక్ష్మీనారాయణ, యువ మోర్చా నాయకులు సంతోష్ రెడ్డి మరియు వాల్మీకి నాయకులు మల్లికార్జున, సుధాకర, వాల్మీకులు పాల్గోన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి.. రాయలసీమ బలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి కార్యక్రమాన్ని రాయలసీమ బలిజ సంఘం జిల్లా ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. రాయలసీమ బలిజ మహా సంఘం యువజన జిల్లా అధ్యక్షులు తొండపు నాటి రమేష్ రాయల్, గౌరవ అధ్యక్షులు బళ్లారి వెంకటరాముడు, గౌరవ అధ్యక్షులు పాములరాయ్ వెంకటేష్, కోశాధికారి కోనేటి సాయిప్రసాద్ తదితరులు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ రాయల్ మాట్లాడుతూ.. భారత దేశం గర్వించే మహారాజు శ్రీకృష్ణదేవరాయలని సుపరిపాలనకు నిర్వచనం చెప్పిన ఆయన నాయకత్వ లక్షణాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు సురేష్, పవన్ కుమార్, రామాంజనేయులు, కృష్ణమూర్తి, సాయి ప్రసాద్, ప్రసన్న, మధు, రవి గురుమూర్తి లక్ష్మన్న, రామకృష్ణ ఆవుల రామ్మోహన్ దినేష్ వెంకీ భరత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళండి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని 20వ వార్డు పరిధిలోని జడలయ్య మఠం ప్రాంతంలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అవార్డు మాజీ కౌన్సిలర్ హనుమంతు సూచించారు. ప్రస్తుతం అక్కడ పేద ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు గా వారికి తరలి వెళ్లాలని కోరినట్లు తెలిపారు. ఈ కష్టం వచ్చిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదుకుంటారని అక్కడి వాసులకు మాజీ కౌన్సిలర్ భరోసా కల్పించారు.

## నారాయణపురం పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబును కలిసిన జనసేన నాయకులు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం నారాయ ణపురం పంచాయతీ నూతన కార్యదర్శి ప్రవీణ్ బాబును జనసేన నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. గురువారం జనసేన నాయకులు వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి రాయల్, అరటికాయల రామంజి, లక్ష్మన్న, ముత్యాలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పంచాయతీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని జనసేన నాయకులు పేర్కొన్నారు.

# పల్లె పండుగతో పల్లెలకు ప్రగతి

**హిందూపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో పల్లెలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకుడు డాక్టర్ సురేంద్ర, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ పూల కుంట పంచాయతీ మరవ పల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ మంజునాథ్ అధ్యక్షతన పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసిన 50 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలోకనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు కల్వర్టులు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇటు ప్రజా సంక్షేమం అటు ప్రజాభివృద్ధి పట్ల



ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి ,నాగిరెడ్డి, రమేష్, వెంకటరమణప్ప పాపన్న, నరసింహప్ప, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 22న బీసీ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బీసీ కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేసి చేతివృత్తిదారులకు విరివిరిగా రుణాలివ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు చేతివృత్తిదారుల సమాఖ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకుండా చేతి వృత్తిదారులందరినీ నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజులు అవుతున్న ఇంతవరకు కార్పొరేషన్లకు నిధులు ఇవ్వడం లేదని,అణగారిన వర్గాలకు 50 ఏళ్లు పైబడిన వాళ్లకు పింఛన్ ఇస్తామని ఇంతవరకు రావడం లేదన్నారు. పింఛన్ వెంటనే అమలు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వెంటనే కార్పొరేషన్లకు నిధులు విడుదల చేసి చేతివృత్తిదారుల ఆర్థిక అభివృద్ధికి చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య, చేతి



వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరి కృష్ణ, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు భాష, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, నాయకులు సి. నాగప్ప, సి ఆదినారాయణ,ఈశ్వరమ్మ, ప్రెసిడెంట్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పీజీ కోర్సుల్లో సీట్లు భర్తీ చేయాలి..

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్కే యూనివర్శిటి స్పాట్ అడ్మిషన్లల్లో పీజీ సెట్ ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా డిగ్రీ పాసైన విద్యార్థులందరికి పీజీ కోర్సుల్లో సీట్లు ఇవ్వాలని యూనివర్శిటి రిజిస్ట్రర్‌కు ఏఐఎస్ఎఫ్ ఎస్కేయూ కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో నాయకులు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ యూనివర్సిటీ కళాశాలలోని పి.జి కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 19 తేదీన స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నారని,. ఈ అడ్మిషన్స్ లో (ఎపిపిజిసిఇటి )- 2024 క్వాలిఫై అయిన విద్యార్థులకు మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. దీని వల్ల డిగ్రీ పాసై పీజీ కోర్సులు చేయాలని ఆసక్తి వున్న విద్యార్థులు విలువైన విద్యాసంవత్సరం నష్టపోతారని, చాలా డిపార్ట్మెంట్స్‌లో సగం సీట్లు కూడా భర్తీ కాలేదని, దీనివలన భవిష్యత్తులో ఛాలా డిపార్ట్మెంట్స్ మూసేసే పరిస్థితి నెలకొందన్నారు. ఖాళీ ఉన్న సీట్లల్లో పీజీ సెట్‌తో



సంబంధం లేకుండా డిగ్రీ పాసైన విద్యార్థులు సీట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏఐఎస్ఎఫ్ నాయకులు రజనీకాంత్,సాయి ,మహేష్ ,శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# రామాయణం స్ఫూర్తితో మానవతా విలువలు పెంపొందించుకోవాలి

**- వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో బీసీ నేత భాస్కర్‌బాబు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్పూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం నగరంలోని పాతవూరులో పవర్ ఆఫీస్ వద్దనున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అని అన్నారు. యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర యువసేన అధ్యక్షులు



వాల్మీకి హరి, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులు మనోజ్ కుమార్, బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా హీరేహాళ్‌లో వాల్మీకి జయంతి వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు, ఎస్పై గురు ప్రసాద్ రెడ్డి**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంమైన హీరేహాళ్ లో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగలి రాజు, ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని వాల్మీకి నగర్ నుంచి వాల్మీకి చిత్రపటాన్ని ట్రాక్టర్ లో ఉంచి ఊరేగించి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో చిన్నారులు కలశాలతో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్పై గురు ప్రసాద్ రెడ్డి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వాల్మీకి సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా కాశి వెంకటేశ్, మాకాసి నల్లయ్య, గంట వెంకటేష్ లు,గోవిందు, మాకాసి బసవరాజ్, పెద్ద ఎత్తున వాల్మీకులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం వాల్మీకి మహర్షికి, ప్రపంచ వ్యాప్తంగా గల బోయ వాల్మీకులకు లభించిన గౌరవమని అలాగే వాల్మీకి జయం తిని సెలవు రోజుగా ప్రకటించాలని సత్య సాయి జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్ కోరారు. వాల్మీకి జయంతి సందర్భంగా స్థానిక హై స్కూల్ సమీపంలోని వాల్మీకి విగ్రహానికి మండలంలోని పలు గ్రామాల నుండి తరలివచ్చిన బోయ వాల్మీకులతో కలసి ఆయన పూలమాల లు వేసి నినాదాలు చేశారు. వాల్మీకి గొప్పదనాన్ని వివరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసు పత్రిలో నిరోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా వాల్మీకి బోయలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవా లని, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న తమ న్యాయమైన డిమాండ్ ను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రంగాలలో వెనుకబడ్డ వాల్మీకి బోయల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అలాగే వారి ఆర్థిక పురోభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి

గార్లదిన్నె మేజర్ న్యూస్ :మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఉమ్మడి జిల్లా పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి అనంతపురం నగరంలోని పాతూరులో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి వాల్మీకి లకు , ప్రజలకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి. అలాగే రాష్ట్రస్థాయి మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో భాగంగా అనంతపురంలోని బల్ల కన్వెన్షన్ హాల్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మరియు అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి విజయోత్సవాల కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులు ప్రజాప్రతినిధులతో కలిసి హాజరైన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. వాల్మీకులు పాల్గొన్నారు.

